ప్రజాశక్తి
శుక్రవారం 10 మే 2024
8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ప్రలోభాలకు సర్వం సిద్ధం



- కోట్లు కుమ్మరించేందుకు సన్నాహాలు
- ప్రత్యర్థులపై నిఘా
- ఓటర్ల జాబితాలతో కుస్తీలు
- రేపటితో ప్రచారానికి తెర

ప్రజాశక్తి – కృష్ణాప్రతినిధి

మూడు రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ప్రచారం చివరి దశకు చేరుకుంది. శనివారం తర్వాత మైకులు మూగపోనున్నాయి. ప్రతిపక్షంలో ఉంటే ప్రజాస్వామ్యం గురించి, అధికారంలో ఉంటే ప్రజా సేవ గురించి నిత్యం వల్లెవేసే వైసిపి, టిడిపిల తీరు ఎన్నికల్లో బహిర్గతమవుతోంది. ఓటర్లు స్వచ్ఛగా ఓటు వేసుకునే అవకాశం లేకుండా చేస్తున్నాయి. ఎన్నికల్లో తాయిలాలు, డబ్బు పంపిణీ చేసి ఓటర్లను ప్రలోభపెట్టకూడదనే ప్రాథమిక సూత్రాన్ని విస్మరించి అడ్డదారుల్లోనైనా గెలవాలని ఆరాటపడుతున్నాయి. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఆయా పార్టీల అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. కోట్లాది రూపాయలు కుమ్మరించేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. మరోపక్క ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి పంపిణీకి సిద్ధం చేసిన డబ్బు, మద్యాన్ని పట్టించేందుకు తమ అనుచరులతో నిఘా ఏర్పాటు చేస్తున్నారు.

పంచేదెంత ? దొరికేదెంత ?

మరోపక్క ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులు, వారి అనుచరులపై వైసిపి, టిడిపి నిఘా ఉంచుతున్నాయి. దీనిలో భాగంగానే పక్కా సమాచారంతో ఎన్‌టిఆర్ జిల్లాలోని మైలవరం నియోజకర్గం గొల్లపూడిలోని టిడిపి అభ్యర్థి అనుచరుని ఇంట్లో నిల్వ ఉంచిన కోట్ల రూపాయలను (మిగతా 2లో)

నేడు విజయవాడలో
ఇండియా వేదిక బహిరంగ సభ

- హాజరుకానున్న ఖర్గే, ఏచూరి, రాజా



ప్రజాశక్తి-విజయవాడ: ఇండియా వేదిక అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ జరుగుతుందని వేదిక నేతలు తెలిపారు. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాధ్, సిపిఐ కృష్ణాజిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు గురువారం ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఈ సభలో ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా పాల్గొంటారని వారు తెలిపారు. వీరితో పాటు ఎపిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ రాష్ట్ర ఇన్చార్జి మాణిక్యం ఠాగూర్, మాజీ మంత్రి, ఎస్‌కెఎం రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.ఎ.గఫూర్, ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ శీర రమేష్ పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్ విజయవాడ ఎంపి అభ్యర్థి వల్లూరి భార్గవ్, సిపిఎం విజయవాడ సెంట్రల్ అభ్యర్థి చిగురుపాటి బాబూరావు, సిపిఐ విజయవాడ పశ్చిమ అభ్యర్థి జి.కోటేశ్వరరావు, కాంగ్రెస్ విజయవాడ తూర్పు అభ్యర్థి పొనుగుపాటి నాంచారయ్య, ఆయా పార్టీల రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఓటేసిన వృద్ధ దంపతులు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని చాటిచెప్పిన ధీరుడు.. స్వాతంత్ర్య సమరయోధుడు, 99 ఏళ్ల కురువద్ధుడు అడుసుమిల్లి వేణుగోపాలరావు హోం ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకొని ఓటర్లకు స్ఫూర్తిగా నిలిచారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. గురువారం విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం సత్యనారాయణపురానికి చెందిన 99 ఏళ్ల వద్ధుడు అడుసుమిల్లి వేణుగోపాలరావు, ఆయన సతీమణి 90 ఏళ్ల అడుసుమిల్లి హనుమారత్నం ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని అందరూ ఈనెల 13న తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డిల్లీరావు పిలుపునిచ్చారు.

జగన్ రాయి నటన అమోఘం

పవన్ కళ్యాణ్ ఎద్దేవా

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడలో రోడ్డు షోలో సిఎం జగన్ కంటికి రాయి తగిలిందని చెప్పి దాన్ని వింతగా చిత్రీకరించారని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విమర్శించారు. రాయి ఘటనలో జగన్ చేసిన నటన తాము సినిమాలో కూడా చేయలేమన్నారు. పశ్చిమ నియోజకవర్గం పంజా సెంటర్‌లో గురువారం రాత్రి వారాహి విజయభేరి బహిరంగ సభ జరిగింది. ఈ సభలో పవన్ కళ్యాణ్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం కోల్పోతామన్న భయం జగన్‌కు పట్టుకుందన్నారు. ఐదేళ్లుగా అరాచక పాలన చూశామని, దీనిని అంతమొందించేందుకు కూటమిని గెలిపించాలని పిలుపునిచ్చారు. పశ్చిమ నియోజకవర్గంలో ఎక్కువ శాతం పేదలు కొండ ప్రాంతంలో నివసిస్తున్నారని, వారికి మౌలిక సదుపాయాలు కల్పించి, వారి అభివృద్ధికి పెద్దపీట (మిగతా 2లో)

సిపిఎం
చౌక డిపోలు

గన్నవరం తాలూకాలో కిలో బియ్యం రూపాయికే అందజేత

... కథనం మధ్య పేజీలో

భారీగా నగదు, మద్యం పట్టివేత

- తనిఖీల్లో రూ.8.36 కోట్లు స్వాధీనం
- హైదరాబాద్ నుండి గుంటూరు తరలిస్తున్నట్లు వెల్లడి
- పోలీసుల అదుపులో లారీ డ్రైవర్, క్లీనర్
- రూ.18 లక్షల మద్యం నిల్వలపై దాడులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట, నందిగామ : ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ భారీగా నగదు, మద్యం పట్టుబడుతోంది. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు వీటిని అక్రమంగా రవాణా చేస్తున్నారు. పోలీసుల తనిఖీల్లో ఇవి బయటపడుతున్నాయి. ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గరికపాడు చెక్‌పోస్టు వద్ద గురువారం భారీ స్థాయిలో నగదు పట్టుబడింది. రూ.8.36 కోట్లను స్వాధీనం చేసుకున్నారు. చెక్‌పోస్టు వద్ద తెల్లవారుజామున హైదరాబాదు నుండి గుంటూరుకు పైపుల లోడుతో వెళుతున్న లారీని పోలీసులు తనిఖీ చేయగా, భారీగా నగదు పట్టుబడింది. లారీ క్యాబిన్, బాడీకీ మధ్యలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆరలో ఐదు బాక్సులను ఉంచి నగదును తరలిస్తుండగా పట్టుకున్నారు. పట్టుబడిన నగదును ఆదాయ పన్ను శాఖ వారికి అప్పగించారు. ఈదాడుల్లో టాస్క్‌ఫోర్స్ అడిషనల్ ఎస్‌పి శ్రీహరిబాబు, సిఐలు శ్రీనివాసరావు, రమేష్, నందిగామ ఎసిపి డాక్టర్ రవికిరణ్, జగ్గయ్యపేట ఎన్నికల అధికారి ఆర్.వెంకటేశ్వర రావు, చిల్లకల్లు ఎస్‌ఐ వి.సతీష్ పాల్గొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. లారీ డ్రైవర్, క్లీనర్లను అదుపులో తీసుకొని విచారిస్తున్నారు.

అలాగే నందిగామలో అక్రమంగా నిల్వ ఉంచిన తెలంగాణా మద్యాన్ని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అధికారులు పట్టుకున్నారు. నిర్మాణంలో ఉన్న ఓ అపార్ట్‌మెంట్లో నిల్వ ఉంచిన 10వేల తెలంగాణా మద్యం సీసాలను స్వాధీనం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.13 లక్షల ఉంటుంది. అలాగే నందిగామ డివిఆర్ కాలనీలో బుధవారం రాత్రి ఆటోలో తరలిస్తున్న సుమారు 40 కేసుల మద్యం బాటిళ్లను నందిగామ పోలీసులు పట్టుకున్నారు. ఆటోను స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. వీటి విలువ రూ.5 లక్షలకుపైగా ఉంటుంది.

గరికపాడు చెక్‌పోస్టు వద్ద స్వాధీనం చేసుకున్న నగదు

నందిగామలో స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యం

మొదటిపేజీ తరువాయి

ప్రలోభాలకు సర్వం సిద్ధం

అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గంలోనూ పంపిణీకి సిద్ధంగా ఉంచిన చీరలను తాజాగా స్వాధీనం చేసుకున్నారు. దీనికి కొద్ది రోజులు ముందు పామర్రు నియోజకవర్గంలోని పెరిశేపల్లిలోనూ చీరలు స్వాధీనం చేసుకున్నారు. అభ్యర్థులు పంపిణీ చేస్తున్న దానికి, క్షేత్రస్థాయిలో పంపిణీ అవుతున్న దానికి పొంతన ఉండటం లేదనే చర్చ జరుగుతోంది. కృష్ణాజిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల కొనుగోలుకు పెద్దమొత్తంలో డబ్బుల పంపిణీ జరిగిందనే ఆరోపణలున్నాయి. ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో ఓటుకు రూ.1000 నుంచి రూ.3 వేల వరకు పంపిణీ చేశారనే చర్చ జరుగుతోంది. పామర్రు నియోజకవర్గంలోని ఓ రాజకీయ పార్టీ నేత అనుచరులు బుధవారం రాత్రి నుంచి యలకుర్రు, ఉరుటూరు, పెదమద్దాలి, కొరిమెర్లలో ఓటుకు రూ.2 వేల చొప్పున పంపిణీ చేయడం పూర్తి చేశారని తెలుస్తోంది.

పోలింగ్ బూతు స్థాయిలో ఓటరు జాబితాలపై కసరత్తు

పోలింగ్ బూత్ స్థాయిలో ఓటర్ల జాబితాలపై వైసిపి, టిడిపి నేతలు దృష్టి సారించారు. కార్యకర్తలను రంగంలోకి దించి జాబితాలను జల్లెడ పడుతున్నారు. తమ పార్టీ సానుభూతిపరులు, ప్రత్యర్థి పార్టీ సానుభూతి పరులు, తటస్తుల వివరాలను తీసుకుంటున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో ప్రతి ఓటరుకు డబ్బు పంపిణీ చేయాలని పార్టీ అభ్యర్థులు సన్నాహాలు చేస్తున్నారు. మరికొన్ని నియోజకవర్గాల్లో మాత్రం స్వంత పార్టీ సానుభూతిపరులతోపాటు తటస్తులకు మాత్రమే నగదు పంపిణీ చేయాలని చూస్తున్నారు. ఈక్రమంలోనే ఓటర్ల జాబితాల్లో ప్రత్యర్థి పార్టీ సానుభూతి పరులుగా గుర్తించిన ఇళ్ళల్లో నగదు పంపిణీ చేయడం లేదు.

జగన్ రాయి నటన అమోఘం

వేస్తామన్నారు. కొండ ప్రాంతవాసుల ఇళ్లకు పట్టాలిచ్చే బాధ్యత తీసుకుంటామన్నారు. ముస్లీం మైనార్టీలకు ఏదైనా అన్యాయం జరిగితే తాను వారికి అండగా నిలబడతానని చెప్పారు. పశ్చిమంలో జనసేన బలంగా ఉందని, అయితే బిజెపి అధిష్టానం వత్తిడి మేరకు ఈ సీటును వదులుకోవాల్సి వచ్చిందని అన్నారు. ఇంతకు ముందు ఇక్కడ నుంచి జనసేన తరపున పోటీచేసిన వ్యక్తికి పోటీ చేయటానికి అవకాశం రాకపోవటంతో తనపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని, జన సైనికులు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. వంగవీటి రంగా వంటి నాయకుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని), బిజెపి విజయవాడ పశ్చిమ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి), టిడిపి విజయవాడ తూర్పు అభ్యర్థి గద్దె రామమోహనరావు, టిడిపి నాయకులు వంగవీటి రాధాకృష్ణ, బొమ్మసాని సుబ్బారావు, బిజెపి జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, పైలా సోమినాయుడు, బిజెపి నాయకులు అమ్మిశెట్టి వాసు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తి

జలజీవన్ మిషన్ కింద గోపవరపుగూడెంలో నిర్మాణం

ప్రజాశక్తి-గన్నవరం : మండలంలోని గోపవరపుగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్ గ్రామస్తుల తాగునీటి అవసరాలను తీర్చనుంది. గ్రామీణ నీటి సరఫరా శాఖ జలజీవన్ మిషన్ ప్రోగ్రాం ద్వారా ప్రభుత్వం రూ. 53.9 లక్షలతో 40 వేల లీటర్ల తాగునీటి ట్యాంకును నిర్మించింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎస్సీ కాలనీలో ఇప్పటి వరకూ తాగునీటి ట్యాంకు నిర్మాణం కాలేదు. ప్రభుత్వాలు మారినా స్థానికుల నీటి అవసరాలు తీర్చేందుకు ఏ ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత జలజీవన్ మిషన్ ద్వారా ట్యాంకు నిర్మాణంతో పాటు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రతి ఇంటికి పైప్లైన్ ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో గ్రామస్తులకు ఎంతో సౌకర్యం ఏర్పడింది. పాతట్యాంకు ఒక్కటే దిక్కు గ్రామంలో 1,633 మంది జనాభా ఉన్నారు. వీరం దరికి ఎన్నో దశాబ్దాల క్రితం నిర్మించిన ట్యాంకు ఒక్కటే ఇప్పటి వరకూ నీటిని సరఫరా చేస్తోంది. అయితే సాంకేతిక లోపం వస్తే గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడుతుంది. ముఖ్యంగా ఎస్సీ కాలనీలో తాగునీటి ఇబ్బందులు ఏర్పడుతు న్నాయి. దీంతో అధికారులు గ్రామ పంచాయతీ వినతి మేరకు కొత్తగా తాగునీటి ట్యాంకును నిర్మిం చారు. త్వరలో ప్రారంభించనున్న ఈ ట్యాంకుతో గోపవరపుగూడెంలో కొత్తగా నిర్మించిన తాగునీటి ట్యాంకు ఎస్సీ కాలనీలో తాగునీటి ఇబ్బందులు తొలగి పోనున్నాయి. తాగునీరు అందరికీ అందుతుంది. కొత్తట్యాంకు నిర్మాణంతో సరి పడా తాగునీరు అందరికీ అందుతుందని సర్పంచి నల్లూరి వెంకటేశ్వరరావు తెలిపారు.

PUBLIC INFORMATION / PUBLIC NOTICE :: - Format C-1 :: Declaration about Criminal Cases
Name and Address of Candidate: SASIDHAR MAREEDU
Name Of Political Party:Telugu Rajadhikara Samiti Party
Name Of Election : AP General Elections-2024.
Name of Constituency: 78, penamaluru assembly Constituency
I,Sasidhar Mareedu a Candidate for the above mentioned election ,declare for public information the following detals about my Criminal Antecedents:

Sl.No	Pending Criminal cases			Details about cases on Conviction For criminal of Offences	
	Name of Court	Case No and Status of Case	Section(s) of Act Concerned and Brief description of offence(s)	NameofCourt&Date(s)ofOrder(s)	DiscriptionofOffence(s)&Punishment imposed
1	II Addl. District-cum-metropolitan Sessions Judge, Vijayawada	CrNo.117/16, Machavaram P.S. Pending.	Sec384,385,386,450, 452,506 r/w 34 of IPC & Punishment for extortion, Puting person in fear of injury in order to commit extortion , Extortion by putting person in fear of death or grievous hurt ,House treapass in order to commit offence punishable with imprisonment for life ,House-trespass after preparation for hurt ,assault or wrongful restraint, Criminal Intimation and Common intention .	Not Applicable	Not Applicable

నేడు చంద్రబాబు గన్నవరం రాక

ప్రజాశక్తి-గన్నవరం
తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంటకు గన్నవరంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. గన్నవరం నియోజకవర్గ ఏంటి ఏ కోట మీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు విజయాన్ని కాంక్షిస్తూ బహిరంగ సభ జరుగుతుంది. గన్నవరం ఉంగుటూరు బాపులపాడు విజయవాడ రూరల్ మండలాల నుంచి పెద్ద ఎత్తున మూడు పార్టీల కార్యకర్తలు నాయకులు హాజరయ్యేం దుకు యార్లగడ్డ వెంకట్రావు నేతత్వంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కొత్తపేట సెంటర్లో ఈ సభ జరుగుతుందని వెంకట్రావు తెలిపారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.161/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.D.SUDHAKAR AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.5:
Mr. Panga Nagendra Rao, S/o.P.Nagaiah, Occ: Bussiness, Prop: Hotel 'N' Grand, D.No.29- 13-116, Near Andhra Hospital, Opp. I.V. Palace, Near NTR Complex, Kaleswara Rao Road, Vijayawada. R/o. Flat No.WF2, D.No.32-14-10, Kanchana Complex, Moghalrajpuram, Jammichettu Centre, Vijayawada.

Please take notice that the above dispute is filed against Opponent No.5 of you and 4 others for recovery of Rs.18,98,367/ (Rupees EIGHTEEN LAKHS NINETY EIGHT THOUSAND THREE HUNDRED AND SIXTY SEVEN ONLY) and the same is posted to 16- 05-2024 for the appearance of you i.e., Opponent No.5 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

Format C-1
(For Candidate to publish in news Papers, TV)
Declaration about criminal cases
(As per the Judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **BORRA KIRAN, S/o BORRA VENKATESWARA RAO RESIDENT OF DOOR NO. 4-68/2, KALYANAMANDAPAM STREET, KONDAPALLI, KONDALPALLI MUNICIPALITY, NTR DISTRICT-521 228, ANDHRA PRADESH.**
Name of political party : **INDIAN NATIONAL CONGRESS**
(Independent Candidates should write "Independent" here)
Name of Election : **General Election to Andhra Pradesh Legislative Assembly 2024**
Name of Constituency : **082-MYLAVARAM CONSTITUENCY**

I **BORRA KIRAN**(Name of Candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

S.NO.	Name of the court	Case No. and dated	Section (s) of Acts concerned and brief description of offence (s)
1	N/A	95/2024 Tadepalli Police Station, Tadepalli	151 Crpc Arrest to prevent the commission of cognisable offence
2	N/A	105/2012 G.Konduru Police Station, G.Konduru	O BLSA The Bonded Labour System

Sd/- BORRA KIRAN
082-MYLAVARAM CONSTITUENCY

పోలింగ్‌లో సెక్టార్ అధికారుల పాత్ర కీలకం

- ఎన్నికల అధికారి, కలెక్టర్ బాలాజీ

మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : జిల్లాలో పోలింగ్ ప్రక్రియ సజావుగా, సక్రమంగా నిర్వహించుటకు సెక్టార్ అధికారులు కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు.సాధారణ ఎన్నికలకు సంబంధించి గురువారం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో సెక్టార్ అధికారులకు, ఏఎల్ఎంటిలకు జిల్లా స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ జిల్లాలో పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు ప్రీసైడింగ్ అధికారులకు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు, సెక్టార్ అధికారులకు ఇప్పటికే రెండు మూడు దఫాలుగా శిక్షణ ఇచ్చామన్నారు. ఈవీఎం మేనేజ్మెంట్ సిస్టం గురించి, ఈవీఎం ఎర్రర్స్, రీప్లేస్మెంట్ ప్రోటోకాల్ గురించి క్షుణ్ణంగా అర్థం చేసుకుని బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, తద్వారా ఈవీఎంలు మొరాయించా యనే మాట రాకుండా పోలింగ్ సక్రమంగా జరిగేలా కషి చేయాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో చెప్పిన విషయాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి మండలంలో ఏఎల్ఎంటిలను ఏర్పాటు చేస్తున్నట్లు, వీరు ప్రిసైడింగ్ అధికారులతో కలిసి సెక్టార్ అధికారులు ఒకే జట్టుగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. పోల్ డే మేనేజ్మెంట్ సిస్టం గురించి ప్రత్యేక వెబ్ పేజ్ రూపొందించినట్లు, దీని ద్వారా పోలింగ్ సంబంధించి ప్రతి స్టెప్ అప్డేట్ చేయవలసి ఉంటుందన్నారు. వేసవి కాబట్టి ఉదయం 10 గంటలలోపు, మధ్యాహ్నం నాలుగు గంటల తర్వాత ఎక్కువగా పోలింగ్ జరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో విద్యుత్ సౌకర్యం, తగినంత లైటింగ్ ఉండేలా ముందుగా తనిఖీ చేసుకోవాలన్నారు. ఈసీ నిబంధనలు అనుసరించి ప్రణాళికా బద్దంగా పోలింగ్ జరుపుటకు కషి చేయాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులకు మార్గదర్శకంగా ఉండి ఎన్నికలు సక్రమంగా సజావుగా నిర్వహించుటకు కషి చేయాలని సెక్టార్ అధికారులకు సూచించారు. తొలుత డిఆర్ఓ కె చంద్రశేఖర రావు మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియలో ఈవీఎంలు ఎంత ముఖ్యమో రిపోర్టింగ్ కూడా అంతే ముఖ్యం అన్నారు. కావున ప్రతి ఫారం కరెక్ట్ సమాచారంతో నింపుటలో అవగాహన పెంపొందించుకోవాలన్నారు.శిక్షణ నోడల్ అధికారి మురళీ కిషోర్, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి జడ్పీ సీఈవో ఆనందకుమార్, ఎన్నికల విభాగం సమన్వయ అధికారి దుర్గా కిషోర్ మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు

వంట కార్మికులకు అడ్వాన్సులు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-గన్నవరం : ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు వంట చేసి పెట్టడానికి మిడ్డేమీల్స్ వర్కర్లకు ముందుగా అడ్వాన్స్ డబ్బులు ఇవ్వాలని, రెండు రోజులు వంట చేసినందుకు వర్కర్లకు వేతనాలు ఇవ్వాలని కోరుతూ.. ఎన్నికల సహాయ అధికారి పవన్ కుమార్ కు వంట ఏజెన్సీ కార్మికులు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఆ సంఘం జిల్లా కార్యదర్శి గండికోట సమ్మక్క, గన్నవరం నియోజకవర్గ నాయకులు మల్లంపల్లి లలిత కుమారి, నల్లజర్ల కుమారి, పాండురంగమ్మ అధికారిని కలిశారు. 2024 మే 13 వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు జరగబోతున్నాయని, ఇందుకు ఎన్నికల అధికారులకు మే 12, 13 వ తేదీన వంట చేసి పెట్టడానికి మధ్యాహ్నభోజన పథకం కార్మికులకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అధికారులు ఉత్తర్వులు జారీచేశారని తెలిపారు. ఈ ఎన్నికల విధులు నిర్వహించే ఒక్కొక్క బూత్లో 12 మంది సిబ్బంది ఉంటారని, వీరికి వంట చేసి పెట్టడానికి మధ్యాహ్నభోజన పథకం కార్మికులకు గ్యాస్, నిత్యావసర సరుకులు, కూరగాయలు తదితర వస్తువులు కొనుగోలు నిమిత్తం కార్మికులకు ముందస్తుగా అడ్వాన్స్ ఇవ్వాలని కోరామని, అదే విధంగా రెండురోజులు పనిచేసినందుకుగాను మధ్యాహ్నభోజన పథకం కార్మికులకు వేతనం ఇవ్వాలని చెప్పామన్నారు.దీనికి అధికారులు అంగీకరించడంతో వంట చేసి పెట్టడానికి సిద్ధమైనట్లు తెలిపారు.

పిహెచ్‌డి పరిశోధనా గ్రంథం ఆవిష్కరణ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మహాభారతం గ్రంథం కాలానుగుణంగా రూపాంతరం చేసుకుంటూ సమాజంలో చైతన్యం తీసుకువస్తుంది అనే కోణంలో పరిశోధన చేయడం అభినందనీయమని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి ప్రశంసించారు. కష్ణా విశ్వవిద్యాలయం పరిశోధనా విద్యార్థి, వి ఆర్ సిద్దార్థ ఇంజినీరింగ్ కళాశాల సహాయ ఆచార్యులు డా విష్ణు వందనా దేవి పుస్తక రూపం లోకి తీసుకు వచ్చిన ' కథన రూపాంతరాలు - మహాభారతం సాంస్కృతిక పునశ్చరణ ల అన్వేషణ' తన పరిశోధనా గ్రంథంను ఉపకులపతి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయిత ప్రయత్నాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పరిశోధనను పర్యవేక్షించిన ఆచార్య ఎన్ ఉష, రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు, ఆంగ్ల విభాగం ఆచార్యులు ఈ దీలిప్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండల కేంద్రమైన పెదపారుపూడిలోని గుమ్మడి సుబ్బారావు గృహ ఆవర ణలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాల యాన్ని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కైలే అనిల్ కుమార్ బుధవారం రాత్రి ప్రారంభిం చారు. అనంతరం గ్రామం లోని వేలాది మందితో రోడ్ షో కార్య క్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు మరింతగా అర్హత ఉన్న ప్రజలకు అందించడానికి నియోజకవర్గాన్ని అభివద్ధి బాటలో నడిపించడానికి, రాబోయే ఎన్నికలలో మరొక అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రోడ్ షోలో అభివాదం చేస్తున్న కైలే అనిల్‌కుమార్

జనసేన నాయకుల ప్రచారం

ప్రజాశక్తి-చల్లపల్లి : అభివద్ధి, సంక్షేమం, దోపిడీ లేని పాలన కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అవనిగడ్డ నియోజకవర్గ కూటమి అభ్యర్థి డా.మండలి బుద్ధప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్ అన్నారు. సతీమణి సాయి సుప్రియ, టీడీపీ..జనసేన నేతలతో కలిసి చల్లపల్లి మండలం ఆముదార్లంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో విధ్వంసం, దోపిడీలను ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. టీడీపీ, జనసేన నాయకులు, రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక ఏలూరు రోడ్డులోని వైసిపి ఎన్నికల కార్యాలయంలో గురువారం స్థానిక ఐదో వార్డుకు చెందిన టిడిపి, జనసేన యువత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కొడాలి నాగేశ్వరరావు(చిన్ని), పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను యువతకు పార్టీ కండువాలు కప్పి వైసీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గ అభివద్ధికి ఎమ్మెల్యే కొడాలి నాని చేస్తున్న కషి, పేద వర్గాల సంక్షేమానికి సీఎం జగన్ చేస్తున్న మంచి పనులు నచ్చి తమ పార్టీలోకి రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ చింతల భాస్కరరావు, నాయకులు ఆంజనేయ ప్రసాద్, ఘంటా కుమార్, వెంపల గోపాల్, లక్షపతుల శివశేఖర్, శొంఠి రాంబాబు, నాగరాజు, లీలాకుమార్, సతీష్, సురేష్, మహేష్, శ్యామ్, శ్రీను, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

చోరగుడిలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-పమిడిముక్కల : తెలుగుదేశం పార్టీ నందమూరి తారక రామారావు స్థాపించిన పేదల పార్టీ అని ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టిన పార్టీ అని చోరగుడి గ్రామ సర్పంచ్ కందిమల్ల పూర్ణ కుమారి అన్నారు. గురువారం ఆమె మండలంలోని చోరగుడి గ్రామంలో కార్యకర్తలతో తిరిగి ఓట్ల అభ్యర్థించారు. మండల అభివద్ధికి తెలుగుదేశం పార్టీ గతంలో ఎంతో కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కందిమల్ల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

వియన్‌పురాన్ని ఎంతో అభివృద్ధి చేశా : వంశీ

మాట్లాడుతున్న వంశీ

ప్రజాశక్తి-గన్నవరం : వియన్‌పురం గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత తనదేనని వైఎస్ఆర్సిపి అభ్యర్థి వల్లభనేని వంశీ అన్నారు. గురువారం ఆ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. కోట్లాది రూపాయలతో సిమెంట్ రోడ్లు మట్టి రోడ్లు వేయించినట్లు చెప్పారు. అంతర్గత రోడ్లు సిమెంట్ రోడ్లుగా మార్చడానికి నిధులు మంజూరు అయ్యాయని, ఎన్నికల కోడ్ వల్ల ఇబ్బంది వచ్చిందని గుర్తు చేశారు. ఎన్నికలు పూర్తయిన తర్వాత సదరు పనులు చేపడతామన్నారు. ఇల్లు లేని పేదలకు కేసరపల్లి గ్రామంలో ఇళ్ల స్థలాలు ఇప్పించామన్నారు. జగన్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తేనే పథకాలు అందరికీ అందుతాయన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనగాని రవి, కేసరపల్లి సర్పంచ్ లక్ష్మీ మౌనిక, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌస్ అని తదితరులు పాల్గొన్నారు.

ఇండియా వేదిక అభ్యర్థుల ప్రచారం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఇండియా వేదిక బలపరిచిన అభ్యర్థులు గురువారం ఉయ్యూరు మండలంలోని గండిగుంట ఆకునూరు కలవపాముల చిన్న ఒగిరాల, పెద్ద ఒగిరాల మీదగా కాంగ్రెస్ పార్టీ ర్యాలీ, రోడ్ షో నిర్వహిచారు. మచిలీపట్నం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొల్లు కష్ణ, పెనమలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వెలిశాల సుబ్రహ్మణ్యం, సిపిఎం నాయకులు ఉప్పాడ త్రిమూర్తులు అధ్యక్షులు బాలాజీ నాయక్ సురేష్ పాల్గొన్నారు.

టిడిపి మోసపూరిత హామీలను నమ్మొద్దు : వైసిపి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని డోకిపర్రు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిషప్ జాన్ బెన్నీ లింగం సార్వత్రిక ఎన్నిక ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో జగన్ సీఎం కాకపోతే సంక్షేమ పథకాలు ఏవైతే ఉన్నాయో అవన్నీ ఆపేసే కుట్ర టిడిపి జనసేన బిజెపి చేస్తున్నాయని అన్నారు. ఈ మూడు పార్టీల కూటమిగా ముందుకు వచ్చి జగన్మోహన్ రెడ్డి ఇచ్చే పథకాల కంటే ఎక్కువ పథకాలు మేము అమలు చేస్తామని మోసపూరిత హామీలు చేస్తున్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డ 70 వేల కోట్లు పథకాల కోసం ఖర్చు చేస్తుంటే టిడిపి జనసేన బిజెపి కలిపి వేల కోట్లు మేము ఖర్చు పెడతామని, పథకాలు ఉచితంగా ఇస్తామని, మాయమాటలు చెప్పి గద్దినెక్కడానికి ప్రయత్నిస్తుందన్నారు. కొడాలి నాని, ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గుడ్లవల్లేరు మండల ఏఐసిసి కమిటీ మరియు క్రిస్టియన్ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న వైసిపి నాయకులు

గన్నవరంలో 1580 పోస్టల్ బ్యాలెట్లు వినియోగం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గం ఎన్నికలకు సంబంధించి ఫెసిలిటేషన్ సెంటర్ అయిన గన్నవరం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో గురువారం ఉదయం 9 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్ లను ఎన్నికల సిబ్బంది ఉపయోగించుకున్నారు. అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య గన్నవరం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఆధ్వర్యంలో పోలింగ్ ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించారు. మొత్తం 1,702 పోస్టల్ బ్యాలెట్లలో మొత్తం ఏడురోజులు కలిపి 1,580 మంది వినియోగించుకున్నారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లు కె.షఫి కుమార్, జి.శ్రీలత పాల్గొన్నారు.



ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణాజిల్లా
శుక్రవారం
10 మే 2024

ఒక్క అవకాశం కల్పించండి : అందే

ప్రచారం నిర్వహిస్తున్న అందే శ్రీరామ్మూర్తి

ప్రజాశక్తి-ఘంటసాల : ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో తనకు ఒక్క అవకాశం కల్పించాలని ఇండియా వేదిక అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అందే శ్రీరామ్మూర్తి ఘంటసాల మండల పరిధిలోని కొడాలి శ్రీకాకుళం, ఘంటసాల గ్రామాల్లో గురువారం విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఒక అవకాశం కల్పిస్తే నియోజకవర్గాన్ని అభివద్ధి దిశలో తీసుకు వెళ్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. సిపిఎం నాయకులు యద్దనపూడి మధు, వాకా రామచంద్రరావు, కొలబత్తిన వెంకటేశ్వరరావు, బండి అధిశేషు, మేడేపల్లి వెంకటేశ్వరావు, బళ్ళ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం నిలవాలంటే

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి

- సిపిఎం గన్నవరం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు
- ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

ప్రచారం నిర్వహిస్తున్న కళ్లం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-గన్నవరం : నిత్యం ప్రజల కోసం పోరాడే కళ్ళం వెంకటేశ్వరావును గెలిపిస్తే జనానికి మేలు జరుగు తుందని, ప్రజాస్వామ్యం నిలబడుతుందని బుద్ధవరం సర్పంచి బడుగు బాలమ్మ అన్నారు. మండలంలోని కేసరపల్లి దుర్గాపురం, అజ్జంపూడి బుద్ధవరం, బూతుమిల్లి పాడు గ్రామాల్లో ఇండియా వేదిక,సీపీఐ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు బలపరిచిన గన్నవరం సీపీఎం అభ్యర్థి వెంకటేశ్వరరావుతో కలసి ఎన్నికల ప్రచారం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలమ్మ మాట్లాడుతూ ప్రభుత్వరంగ పరిశ్రమల మనుగడకు, అధిక ధరల నియంత్రణకు ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్రానికి రాజధాని కావాలన్నా, పోలవరం నిర్మాణం పూర్తి కావాలన్నా ఇండియా వేదిక అధికారంలోకి రావాలని అన్నారు. సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... విభజన హామీలు అమలు, ఏపీకి ప్రత్యేక హెూదా, స్టీల్ ప్లాంట్ వంటి ప్రభుత్వరంగ సంస్థ పరిరక్షణ ఇండియా బ్లాక్ విజయంతోనే సాధ్యమని అన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బీజేపీని, దానికి మద్దతు ఇస్తున్న పార్టీలను చిత్తుగా ఓడించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పన్నుల భారాలను మోపి వారి జీవన ప్రమాణాలు దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని, కాంగ్రెస్ మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి గొల్లు కృష్ణకు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బడుగు మరియదాసు, మీరా ఖాన్, సూదా బత్తుల బుజ్జి, మిరప నాగేశ్వరరావు, బాజీ తదితరులు పాల్గొన్నారు.

అందరి దృష్టీ గన్నవరం వైపే..

ప్రజాశక్తి - గన్నవరం : ఎన్నికల నేపథ్యంలో అందరి దష్టి గన్నవరం నియోజకవర్గంవైపే ఉంది. ఓవైపు అంతర్జాతీయ విమానాశ్రయం. మరోవైపు ఐటి పార్కు వంటి ఆధునిక హంగులు అద్దుకున్న అసెంబ్లీ నియోజకవర్గం గన్నవరం. వేగంగా విస్తరిస్తున్న ఆక్వా సాగు కూడా కనిపిస్తుంది. మెట్టకు, డెల్టాకు మధ్యన అటు విజయవాడ నగర శివార్లు, ఇటు గ్రామీణ కష్ణాజిల్లా ఆనవాళ్లు కూడా కనిపిస్తాయి. వ్యవసాయాభివద్ధి ద్వారా పారిశ్రామికంగా అడుగులు వేసి, ఆక్వాలో ముందుకు సాగుతున్న గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గం రాజకీయంగానూ ఆసక్తికరంగా ఉంటుంది. ఏపీలో నియోజకవర్గాల పునర్విభజన తర్వాత గడిచిన మూడు ఎన్నికల్లోనూ హోరాహోరీ పోరు సాగింది. ఫలితాలు కూడా ఆసక్తికరంగా ఉంటున్నాయి. దీంతో ఈసారి ఏమవుతుందోననే ఉత్కంఠ అక్కడి నాయకుల్లో కనిపిస్తోంది. అంతేకాదు, రాష్ట్రమంతా ఈ నియోజకవర్గం చుట్టూ చర్చ సాగుతోంది. ఈసారి కూడా 2019 నాటి ప్రత్యర్థులే బరిలో దిగారు. కానీ వారు వీరయ్యారు అన్నట్టుగా ఇరువురూ కండువాలు మార్చేసి ఎన్నికల కదనరంగంలోకి దిగారు. ఆ ఎన్నికల్లో గెలిచిన టిడిపి అభ్యర్థి వల్లభనేని వంశీ మోహన్ పార్టీ ఫిరాయించి, వైసిపిలో చేరారు. ఈసారి ఆపార్టీ తరపున పోటీలో ఉన్నారు. ఆయన చేతిలో ఓటమి పాలైన అప్పటి వైసిపి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు టిడిపిలో చేరి, మరోసారి వంశీకి ప్రత్యర్థిగా పోటీలో దిగారు. కమ్యూనిస్టు ఉద్యమ నేత పుచ్చలపల్లి సుందరయ్య వంటి వారు ఈ నియోజకవర్గానికి మూడుసార్లు ప్రాతినిధ్యం వహించారు. ఆయననే స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్, సిపిఐ, ఇండియా వేదిక బలపరచిన సిపిఎం అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు బరిలో నిలిచారు. ఈనేపథ్యంలో హోరాహోరీకి గన్నవరం సిద్ధమైంది.



నియోజకవర్గ ముఖచిత్రం ఇదే

గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గం ప్రస్తుతం కష్ణా జిల్లాలోని మచిలీపట్నం పార్లమెంట్ స్థానం పరిధిలో ఉంది. 1955లో అసెంబ్లీ ఎన్నికలకు ఈ నియోజకవర్గం ఏర్పడింది. తొలుత గన్నవరం, ఉంగుటూరు మండలాలతో పాటు కంకిపాడు, బాపులపాడు, ఉయ్యూరు మండలంలోని కొన్ని గ్రామాలు ఈ నియోజకవర్గం పరిధిలో ఉండేవి. 2009 ఎన్నికల సమయంలో జరిగిన పునర్విభజనతో రూపు మారింది. గన్నవరం, ఉంగుటూరుతోపాటు బాపులపాడు మండలం పూర్తిగా ఈ నియోజకవర్గం పరిధిలోకి వచ్చింది. వీటితోపాటు విజయవాడ రూరల్ మండలంలోని కొన్ని గ్రామాలను చేర్చారు. దీంతో అర్బన్, రూరల్ ఓటర్ల నియోజకవర్గంగా మారింది. ఇక్కడ ఎన్‌హెచ్-16తో పాటుగా రైల్వే, ఎయిర్ లైన్ సదుపాయం కూడా అందుబాటులో ఉండటంతో రవాణా పరంగానూ, పారిశ్రామికంగానూ అభివద్ధికి దోహదపడింది. ఓటర్ల జాబితాలో నియోజకవర్గంలో మొత్తం 2,77,393 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 1,33,904 మంది పురుషులు కాగా, 1,43,474 మంది మహిళా ఓటర్లున్నారు. 15 మంది ఇతరులు. ఇక్కడ ఓటర్లుగా పురుషుల కన్నా మహిళలే ఎక్కువగా ఉండటం విశేషం.

సిపిఎం చౌక డిపోలు

- గన్నవరం తాలూకాలో కిలో బియ్యం రూపాయికే అందజేత

ప్రజాశక్తి-గన్నవరం

మహానాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య మూడుసార్లు శాసనసభ్యుడిగా గెలుపొందిన గన్నవరం నియోజకవర్గంలో జరిగిన పోరాటాలు పార్టీ ఉద్యమ చరిత్రలో కొన్ని చెరగని ముద్రవేశాయి. విమానాశ్రయం నిర్మాణం సందర్భంగా వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం, కనీస కూలి కోసం చేసిన వ్యవసాయ కార్మికుల పోరాటం, చౌకడిపోలు పెట్టి కిలో బియ్యం రూపాయికే అమ్మించడం, కౌలు రైతుల సమస్యలపై జరిపిన పోరాటం చెప్పుకోదగినవి. అయితే వీటిలో కిలో బియ్యం రూపాయికే అమ్మించిన ఉద్యమం దేశంలోనే పేరుగాంచింది. అనేక ఆంగ్ల దినపత్రికలు సైతం ప్రశంసించిన ఉద్యమం అది. దేశ ప్రజలనూ, వివిధ రాజకీయ పక్షాలనూ ఆలోచింప చేసింది.

1971-72 కాలంలో సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు మాసాల్లో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. వ్యవసాయ కార్మికులకు కూలి పనులు దొరకలేదు. ఒకవేళ ఎక్కడైనా దొరికినా కూలి బాగా తగ్గించి ఇచ్చేవారు. ఒక వైపు పనులు దొరకక, మరోవైపు దొరికిన పనికి ఇచ్చే వేతనం (ఆనాడు రోజు కూలి రెండు రూపాయలు) కనీసం ఒక పూటకు భోజనానికి సైతం చాలని స్థితిలో వ్యవసాయ కార్మికుల కుటుంబాలు ఆకలితో నకనకలాడి పోయేవి. వారి బిడ్డలకు ఇంత పెట్టి తల్లిదండ్రులు పస్తులుండటమో, అర్ధాకలితో గడపడమో చేసేవారు. ఆనాడు బహిరంగ మార్కెట్లో కిలో బియ్యం ధర రెండు రూపాయలు ఉండేది. ప్రభుత్వం నిర్వహించే చౌక డిపోల్లో కిలో బియ్యం రూపాయి పావలాకు అమ్మిస్తుండేవారు. పనులు లేని కాలంలో బయట మార్కెట్లో సంగతి తరువాత, కనీసం ప్రభుత్వ చౌక డిపోల్లో సైతం బియ్యం కొనుక్కొని తినగలిగే పరిస్థితి ఆనాడు పేదలకు, వ్యవసాయ కార్మికులకు కష్టంగా ఉండేది. ఈ పరిస్థితుల్లో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) (సిపిఎం) గన్నవరం తాలూకా కమిటీ తరపున దాదాపు 39 గ్రామాల్లో 'పార్టీ చౌక డిపోలు' పెట్టి కిలో బియ్యం రూపాయికే అమ్మించాలని నిర్ణయించారు. ఇది ప్రజలందరి ఆకలి తీరుస్తుందని కాకపోయినా, కొంతమేరకైనా ఉపశమనం కలిగిస్తుందని పార్టీ భావించింది. పైగా బియ్యం ధరలను ఎలా అదుపులో ఉంచొచ్చో ప్రభుత్వానికి సూచించినట్లూ ఉంటుంది. కిలో బియ్యం బహిరంగ మార్కెట్లో అమ్మే ధరకూ, పార్టీ ఆధ్వర్యాన నడిచే చౌకడిపోల్లో అమ్మే ధరకూ సగానికి సగం ఎందుకు తేడా ఉందో, దీని వెనుక వ్యాపారుల మాయాజాలం ఎలా ఉన్నదీ, వారికి ప్రభుత్వం ఎలా కొమ్ముకాస్తున్నదీ ప్రజల్లో చైతన్యం కలిగించడం కోసం కూడా పార్టీ ఈ బహృత్తర కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా చేపట్టి జయప్రదంగా నిర్వహించింది. దేశంలోనే ఈ తరహా అమ్మకాలు ఎందుకు జరిపించకూడదో చర్చనీయాంశం చేసింది. కుంభకర్ణ నిద్రలో ఉన్న ప్రభుత్వాన్ని తట్టిలేపే ప్రయత్నం చేసింది.

ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేసి వాటిని మర ఆడించి (రవాణా ఖర్చులతో కలిపి) లాభం లేకుండా కిలో బియ్యం రూపాయికి అమ్మించవచ్చని పార్టీ భావించింది. ఆనాడు బస్తా ధాన్యం ఖరీదు రూ.37 నుంచి రూ.40 వరకూ ఉండేది. రెండు బస్తాల ధాన్యం మరపట్టించగా వచ్చే బియ్యాన్ని (చిట్టు, తౌడు, ఊక వంటివాటిని మిల్లు యజమానికి మర ఛార్జీగా ఇచ్చి) కిలో రూపాయి ధరకు తేలిగ్గా అమ్మించొచ్చని పార్టీ భావించింది. అందుకు అవసరమైన ధాన్యాన్ని భూస్వాముల దగ్గర్నుంచీ, వ్యాపారుల వద్ద నుంచీ ప్రొక్యూర్ చేయాలని నిర్ణయించింది. నిర్ణయించిందే తడవుగా రంగంలోకి దిగి భూస్వాముల వద్ద ఉన్న ధాన్యం నిల్వలను వెలికితేసే పని చేపట్టింది. వ్యాపారులు చేసే ధాన్యం రవాణాను పార్టీ కార్యకర్తలు పసిగట్టి నిలుపుదల చేసేవారు. ఆ ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు తమకే విక్రయించాలని కోరేవారు. ఈ సందర్భంగా కొన్ని చోట్ల పార్టీ నాయకులపై దాడులు కూడా జరిగాయి. పోలీసు కేసులు కూడా పెట్టేవారు. కేసరపల్లి వద్ద కూడా ఓ వ్యాపారి రవాణా చేస్తున్న ధాన్యం లారీని పార్టీ కార్యకర్తలు నిలుపుదల చేశారు. లారీలోని బస్తాల్లో కనీసం సగమైనా తమకు ప్రభుత్వ మద్దతు ధరకు అమ్మాల్సిందిగా కోరారు. అయితే వ్యాపారి ఒక్క బస్తా కూడా అలా అమ్మేందుకు నిరాకరించారు. దీంతో కార్యకర్తలు లారీని నిలిపివేయడం, వ్యాపారి పోలీసులను ఆశ్రయించడం జరిగాయి. రంగ ప్రవేశం చేసిన పోలీసులు ఇరువర్గాల వాదనలూ విని కొన్ని బస్తాలయినా ప్రభుత్వ మద్దతు ధరకు అమ్మాల్సిందిగా సూచించారు. వివిధ సందర్భాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలపై ప్రభుత్వ పక్షాన తమ ప్రతాపాన్ని చూపే పోలీసులు సైతం పార్టీ కార్యకర్తలు చేపట్టిన కార్యక్రమాన్ని మెచ్చుకోక తప్పలేదు. ఎందుకంటే పోలీసులు కూడా తక్కువ వేతనాలతో, అర కొర జీవితాలు గడుపుతున్నారు. ఇది మంచి పని అని వారి ఉద్దేశం.

ధాన్యం సేకరణ పార్టీకి పెద్ద యజ్ఞంలా తయారైంది. 39 గ్రామాల్లో దాదాపు మూడు నెలలపాటు చౌకడిపోలు నిర్వహించాలి. ఇందుకు వందా రెండొందలు బస్తాలతో అయ్యే పనికాదు. వేల బస్తాలు కావాలి. అందుకు ప్రభుత్వ మద్దతు ధర చెల్లించి ధాన్యం సేకరించడంతోపాటు, భూస్వాముల నుంచి కూడా ఇంటికో బస్తా ధాన్యాన్ని నచ్చచెప్పి తీసుకుంటే తప్ప సాధ్యం కాదని గుర్తించారు. ఎందుకంటే ఆయా గ్రామాల్లో పనిచేసే వ్యవసాయ కార్మికులంతా ఆయా భూస్వాముల వద్ద పనిచేసేవారే. ముందుగా ఈ విధానం ఆత్కూరు గ్రామంలో ప్రారంభించారు. ఆ గ్రామ సర్పంచ్‌గానూ, సిపిఎం తాలూకా కార్యదర్శిగానూ ఉన్న అట్లూరి శ్రీమన్నారాయణ తమ గ్రామంలోని భూస్వాములనూ, ధనిక రైతులనూ సమావేశపరిచారు. ఆ సమావేశానికి 80 మంది వచ్చారు. ఐదు నుంచి పదెకరాల లోపు పొలమున్న వారి నుంచి ఒక బస్తా, పదెకరాల పైన పొలమున్న వారి నుంచి రెండు బస్తాలు చొప్పున అడిగారు. అయితే ఆ సమావేశానికి వచ్చినవారు సుమారు 400 బస్తాలు అందజేసేందుకు తమ అంగీకారం తెలిపారు. మరో 200 బస్తాలయితే ఈ యజ్ఞాన్ని ఆ గ్రామం వరకూ మూడు నెలలపాటు నిర్వహించొచ్చు. ఇంకా మరికొందరు సమావేశానికి రావాల్సి ఉంది. వారంతా వస్తే ఈ లక్ష్యం పూర్తవుతుంది. అయితే సమావేశానికిరాని కొందరు ఈ విధానాన్ని ఒప్పుకోలేదు. వారు తమను బలవంతం చేస్తున్నారనీ, దౌర్జన్యం చేస్తున్నారనీ అభూత కల్పనలు సృష్టించి కేసులు పెట్టి అట్లూరి శ్రీమన్నారాయణ గారిని అరెస్టు కూడా చేయించారు. ఆయన జైల్లో ఉన్నా ఈ యజ్ఞాన్ని ఆనాటి పార్టీ నాయకులు, కార్యకర్తలు కొనసాగించారు. మచ్చుకు ఇది ఒక గ్రామానికి చెందిన ఉదాహరణ మాత్రమే.

ఎన్నో అవరోధాలను అధిగమించి సిపిఎం గన్నవరం తాలూకా కమిటీ కిలో బియ్యాన్ని రూపాయికే అమ్మించగలిగింది. 39 గ్రామాల్లో పార్టీ ఆధ్వర్యాన చౌక డిపోలు ఏర్పాటు చేసి మూడు నెలలపాటు కిలో బియ్యాన్ని రూపాయికే అమ్మించగలిగింది. పనిలేని కూలీలేగాక ఇతర పేదలు, చిన్న ఉద్యోగులు కూడా ఈ సదుపాయాన్ని ఉపయోగించుకున్నారు. అదే సందర్భంలో ప్రభుత్వ చౌక డిపోలు వెలవెలపోయాయి. ఆ డిపోల్లో కిలో బియ్యం రూపాయి పావలాకు అమ్మేవారు. వాటి పక్కనే ఏర్పాటు చేసిన పార్టీ చౌక డిపోల్లో బియ్యాన్ని రూపాయికే అమ్మేవారు. దీంతో ప్రభుత్వ చౌక డిపోలకు జనం రాక వెలవెలపోగా, పార్టీ చౌక డిపోలు పేద జనం కొనుగోళ్లతో కిటకిటలాడేవి. కనుకనే ఆనాడు సిపిఎం ఏర్పాటు చేసిన చౌకడిపోల గురించి ప్రముఖ పత్రికలు పతాక శీర్షికలు పెట్టి వార్తలు ప్రచురించాయి. 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్', 'ది హిందూ' వంటి పత్రికలు 'గన్నవరంలో సిపిఎం పోటీ ప్రభుత్వం' అంటూ శీర్షికలు పెట్టి ఆరోజుల్లో పతాక వార్తలు ప్రచురించాయి. ఆంధ్రప్రభ ఏకంగా సంపాదకీయమే రాసింది. ఒక చిన్న పార్టీ (సిపిఎం) గన్నవరం ప్రాంతంలో 39 గ్రామాల్లో చౌకడిపోలు పెట్టి కిలో బియ్యం రూపాయికే అమ్మిస్తుంటే, ప్రభుత్వానికి అలా అమ్మించడం చేతగాకపోవడాన్ని ఎద్దేవా చేసింది. ఇప్పటికైనా ఆ విధంగా కిలో బియ్యం రూపాయికి అమ్మించగలదా అని ప్రశ్నలు వేసింది. అయితే ఇదే స్ఫూర్తితో ఆనాడు జిల్లాలో కూడా పార్టీ ఆధ్వర్యాన పలు చోట్ల కిలో బియ్యం రూపాయికే అమ్మించిన ఘటనలూ ఉన్నాయి. గన్నవరం తాలూకాలో జరిగిన ఈ ఉద్యమం దేశవ్యాపితంగా పెద్ద చర్చను ముందుకు తెచ్చింది.

కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూం పరిశీలన

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గురువారం ఎన్నికల కౌంటింగ్ కేంద్రం కష్ణా విశ్వవిద్యాలయం సందర్శించి వివిధ నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు పరిశీలించారు.కష్ణ విశ్వవిద్యాలయంలో వివిధ అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించిన స్ట్రాంగ్ రూములలో పోలింగ్ అనంతరం ఈవీఎంలు భద్రపరిచేందుకు అసెంబ్లీల వారీగా వేరువేరు మార్గాలు ఏర్పాటుకు అవసరమైన బార్కేడింగ్ పనులు కలెక్టర్ పరిశీలించారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి పార్లమెంటు, అసెంబ్లీ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసి, వీటన్నిటిని అనుసంధానించి, అభ్యర్థులు వారి ప్రతినిధులు పరిశీలించేందుకు సీసీటీవీలు డిస్ప్లే రూములు పార్లమెంటు, అసెంబ్లీలకు వేరు వేరుగా ఏర్పాటు చేయాలన్నారు. వివిధ నియోజకవర్గాల పరిశీలకులకుల కోసం కేటాయించిన రూములలో టీవీలు, అవసరమైన కమ్యూనికేషన్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, వీరి కోసం ఏర్పాటు చేసిన టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.పోలింగ్ అనంతరం వచ్చే వాహనాలు పార్కింగ్ స్థలాల్లో వర్షం కారణంగా ఇబ్బందులు ఏర్పడకుండా క్వారీ డస్ట్‌తో పటిష్టం రచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి లు జి.వెంకటేశ్వరరావు, ఎస్పిడి ప్రసాద్, ఏడి సర్వే మనిషా త్రిపాఠి, పంచాయతీరాజ్ ఎస్ఈ విజయకుమారి, ఆర్ అండ్ బి ఈఈ కే శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజలకు అండగా నిలిచే

సిపిఎంను గెలిపించాలి

- సెంట్రల్ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో సిపిఎం అభ్యర్థి బాబూరావు పిలుపు

ప్రచారంలో మాట్లాడుతున్న సిహెచ్ బాబురావు

ప్రజాశక్తి-విజయవాడ : అవినీతి పరుల ఆటకట్టించి, నీతివంతమైన రాజకీయాలు నడుపుతూ ప్రజలకు అండగా నిలుస్తున్న కమ్యూనిస్టులను, సిపిఎం బాబురావును గెలిపించాలని ఇండియా వేదిక పార్టీలయిన సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. సెంట్రల్ నియోజకవర్గంలోని 23, 24 డివిజన్లలోని గిరిపురం, కస్తూరిబాయి పేట, సీతారాంపురం, సూర్యారావుపేట తదితర ప్రాంతాల్లో సిపిఎం ఎన్నికల ప్రచారాన్ని ఆపార్టీ అభ్యర్థి చిగురుపాటి బాబూరావు, సిపిఐ నగర నాయకులు కెవి భాస్కరరావు, సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీల నేతలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమానుద్దేశించి బాబూరావు మాట్లాడుతూ... విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న భూకబ్జాదారులు, అవినీతి పరులను ఓటు అనే ఆయుధం మట్టి కరిపించి, సిపిఎం తరుపున పోటీ చేస్తున్న తనకు ఒక సారి అవకాశం కల్పించి, అసెంబ్లీలో నగర ప్రజల సమస్యలు మాట్లాడే అవకాశం కల్పించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సెంట్రల్ నుంచి పోటీ చేస్తున్న పచ్చి అవినీతి పరులు, భూదందా చేసే వారిని చిత్తుగా ఓడించాలన్నారు. నిత్యం నీతి కబుర్లు చెప్పే వైసీపీ, తెలుగుదేశం నేతలు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఓటర్లకు పెద్ద ఎత్తున డబ్బు పంపిణీ ప్రారంభించారని ఆరోపించారు. ప్రజలకు ప్రలోభాలు చూపుతున్నారని, తమ విధానాలు తమ పాలన గొప్పతనం గురించి చెప్పుకోవటానికి ఏమీ లేక డబ్బుపై ఆధారపడటం సిగ్గుచేటన్నారు. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ మరొకవైపు ఇద్దరు ధన రాజకీయాలు నడపడం గర్హనీయమన్నారు.దేశ ప్రధాని మోడీ బుధవారం ఆంధ్రప్రదేశ్‌కు, విజయవాడకు వచ్చారు... వెళ్లారని...కానీ ఈ రాష్ట్రానికి జరిగిన ప్రయోజనం శూన్యమని తీవ్రంగా మండిపడ్డారు. ప్రధాని గత 10 ఏళ్లలో రాష్ట్రానికి ఏమి చేశారో చెప్పలేదని, భవిష్యత్తులో ఏమి చేస్తారో కూడా ప్రకటించలేదని ధ్వజమెత్తారు. మరోసారి రాష్ట్ర ప్రజలను దగా, మోసం చేశారని దుయ్యబట్టారు. రాజధాని అమరావతి గురించి పల్లెత్తు మాట కూడా మాట్లాడకపోవడం అత్యంత దారుణం, సోచనీయమని విమర్శించారు. ప్రత్యేక హెూదా, విభజన హామీల అమలు, విశాఖ ఉక్కు కాపాడటం తదితర అంశాలపై దేశ ప్రధాని స్థాయిలో మౌనం వహించడం సిగ్గు చేటయిన విషయం అని మండిపడ్డారు. ఆయనతో పాటు టిడిపి అధ్యక్షులు చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రం గురించి, రాజధాని వ్యవహారంపై నోరు విప్పకపోవటం అత్యంత బాధాకరమని ఘాటుగా విమర్శించారు. గత పదేళ్ల నుంచి విభజిత ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరుగుతున్నా సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రధాని మోడీపై పల్లెత్తు మాట మాట్లాడటం లేదని, మోడీకే వత్తాసు పలుకుతున్నారని ధ్వజమెత్తారు.మోడీ, జగన్ ఒకరి తప్పులను మరొకరు విమర్శించరు... కాపాడుకుంటారు, ఇద్దరిదీ మ్యాచ్ ఫిక్సింగ్ అని అన్నారు. విభజన చట్ట ప్రకారం విజయవాడ, విశాఖపట్నం నగరాలకు మెట్రో రైలుతో పాటు రైల్వే జోన్ ఇవ్వాలని, వీటి గురించి మోడీ మాట్లాడకుండా బుల్లెట్ రైలుగురించి మాట్లాడటం సిగ్గుచేటయిన విషయం అని పేర్కొన్నారు. ఐదేళ్ల వైసిపికి నిస్సిగ్గుగా మద్దతునిచ్చిన బిజెపి-మోడీతో తెలుగుదేశం జతకట్టడం సిగ్గుచేటని అన్నారు. తెలుగుదేశంతో ప్రత్యక్ష పొత్తు, వైసీపీతో పరోక్ష అనుబంధము ద్వారా మోడీ-బిజెపి రాష్ట్రం పట్ల కపట నాటకం ఆడుతున్నారని, తద్వారా రాష్ట్ర ప్రజలనువంచిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందని, అభివద్ధి సాధిస్తామని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. 2014 నుండి 18 వరకు తెలుగుదేశం, బిజెపి ఉమ్మడి పాలన చేశాయి, 2019 నుండి 24 వరకుపరోక్షంగా బిజెపి వైసిపి కలిపి రాష్ట్రంలో పాలన చేశాయని అన్నారు. భవిష్యత్తులో మతోన్మాద బిజెపి కుట్రలకు ఆంధ్రప్రదేశ్ బలయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడుతున్న ఇండియా వేదిక పార్టీలైన కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీలను గెలిపించాలని కోరారు.బిజెపి కుట్రల నుండి రాష్ట్రాన్ని కాపాడాలన్నారు.సిపిఐ నాయకులు కెవి భాస్కరరావు మాట్లాడుతూ...నీతివంతమైన రాజకీయాలు నడుపుతూ ప్రజలకు అండగా నిలుస్తున్న కమ్యూనిస్టులను, సిపిఎం బాబురావును గెలిపించి, అవినీతిపరులైన వైసిపి, టిడిపి అభ్యర్థుల ఆట కట్టించాలని పిలుపునిచ్చారు. సిపిఎం నేతలు కే సరోజ, పీవీ ఆంజనేయులు, వై సుబ్బారావు, మురహరి, క్రాంతి, గురుమూర్తి , లక్ష్మణ, చిన్నారావు, రమణ, క్రాంతి, గౌరీ వినోద్ కుమార్, బెనర్జీ సిపిఐ నేతలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొడాలి నాని ప్రచారం

ప్రజాశక్తి - గుడివాడ : నందివాడ మండలంలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)తో కలసి సినీ యాంకర్ శ్యామల గురువారం విస్తతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని పుట్టగుంట గ్రామంలో ఎమ్మెల్యే కొడాలి నాని, యాంకర్ శ్యామల గడపగడపకు ప్రచారం చేశారు. సీఎం జగన్‌కు మద్దతుగా ఎమ్మెల్యే కొడాలి నానిని గెలిపించాలంటూ ఓటర్లకు శ్యామల విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యాంకర్ శ్యామల విలేకర్లుతో మాట్లాడుతూ కొడాలి నాని అన్న ఎన్నికల ప్రచారం చూస్తుంటే తనలో ఎంతో ఉత్సాహం నింపిందని, ప్రతి ఇంట్లో ఆయనను కుటుంబ సభ్యుడిగా ఆదరిస్తున్నారన్నారు. గుడివాడలో నూటికి నూరు శాతం గెలిచేది నానినే, గుడివాడ గడ్డ అంటే కొడాలి నాని అడ్డా అని ఎందుకంటారో నేడు నేను ప్రత్యక్షంగా చూశానన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిజమైన లీడర్‌లా కొడాలి నాని కష్టపడుతున్నారన్నారు. నమ్ముకున్న ప్రజలకు మంచి చేయడం కోసం, సీఎం జగనన్న ఎంతవరకైనా వెళ్తారన్నారు. మే 13వ తేదీన ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుకు తమ రెండు ఓట్లు వేసి, మనకోసం నిలబడే నిజమైన లీడర్లను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో జెడ్పిటిసి కందుల దుర్గాకుమారి, ఎంపిపి పెయ్యాల ఆదామ్, వైస్ ఎంపిపి పూడి సుధాకర్, నాయకులు కందుల నాగరాజు, సర్పంచ్ తెన్నేటి భాస్కర్‌రెడ్డి, తోట నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాంకర్ శ్యామలతో కలసి ప్రచారం నిర్వహిస్తున్న కొడాలి నాని

పోటాపోటీగా ప్రచారాలు

చిన్నారికి 'దీవెన' సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఏడాదిన్నర పాప ఎలమండ్ల విహశ్రీకి దీవెన ఫౌండేషన్ సభ్యులు గురువారం ఆర్థికసాయం అందజేశారు. చిట్టినగర్ ప్రాంత నివాసితులు అనూష కుమార్తె విహశ్రీ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో ఒకసారి బైపాస్ సర్జరీ చేయించారు. మరల రెండోసారి కూడా ఆపరేషన్ చేయవలసి రావటంతో చిట్టినగర్ కలరా హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. చిన్నారికి తండ్రి లేడు. అయితే వారి ఏడాదిన్నర చిన్నారి విహశ్రీకి మరోసారి సర్జరీ నిమిత్తం సహాయం కొరకు దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించారు. దీంతో దీవెన ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీస్ వారి తరఫున రూ.15 వేలు వ్యవస్థాపక సభ్యులు, హెడ్ కానిస్టేబుల్ నాగరాజు వారి ఇంటికి వెళ్లి సహాయం అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

దివిస్ లాబొరేటరీ వారి క్యాంపస్ సెలక్షన్స్

జగ్గయ్యపేట : స్థానిక జగ్గయ్యపేట జెఆర్‌సి విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో నేడు ప్రపంచ పేరెన్నిక గల బల్క్ డ్రగ్ పరిశ్రమైన దివిస్ లాబరేటరీ వారి క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నారు. ఆసక్తి అర్హత గల అభ్యర్థులు తగిన ధ్రువపత్రాలతో హాజరుకావాలని కళాశాల ప్రతినిధులు రంగాపురం నరసింహారావు, పెనుగొండ వెంకట రాజీవ్ తెలిపారు. అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ చక్కని సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ రమేష్, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతిరావు, అబ్బులు, నారాయణరావు తెలిపారు.

కృష్ణ సుందరరావుకు నివాళులర్పిస్తున్న యుటిఎఫ్ నేతలు

కృష్ణ సుందరరావు వర్ధంతి

ప్రజాశక్తి - తిరువూరు : యుటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి అక్కినేని కృష్ణ సుందరరావు ప్రథమ వర్ధంతి యుటిఎఫ్ తిరువూరు భవనంలో యుటిఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు గురువారం నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు మచ్చా శ్రీనివాస్ మాట్లాడుతూ కృష్ణ సుందరరావు నిబద్ధత, నిరాడంబ రుడు, సమయపాలన కలిగిన వ్యక్తన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు అపర్ణ, ఈవి. భరత కుమారి, బి.మృదుల, ఆర్.వినయ్ కుమార్, పి.నాగేశ్వరరావు, ఎన్.వెంకటేశ్వర్లు, ఎ.బాలరాజు, జి.కోటేశ్వరరావు, ఎ.రాంబాబు, కె.లావణ్య, డి.సుదర్శన్, డి.వి.బి.నాగరాజు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాణేల ప్రదర్శన

ప్రజాశక్తి - తిరువూరు : జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో తిరువూరులోని స్థానిక సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న వేసవి ఉచిత శిక్షణ శిబిరంలో భాగంగా గురువారం ఏర్పాటు చేసిన వివిధ దేశాలకు చెందిన నాణేల ప్రదర్శన విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. ఎం.గగన్ నాగ్, ఎం.హేమంత్, కె.గిరిజలు సేకరించిన 125 దేశాలకు చెందిన కాయిన్స్‌ను ప్రదర్శనలో ఉంచారు. అనంతరం స్పోకెన్ ఇంగ్లీష్, గణితం తరగతులు జరిగాయి. ఈ కార్యక్రమాన్ని జెవివి నాయకులు ఎల్.గంగాధర్, ఎం.హరికృష్ణ, కె.పాపారావు,డి. సుదర్శన్, లీలా ప్రసన్న, సురేంద్రనాథ్ తదితరులు పర్యవేక్షించారు.

రిక్షా కార్మికులకు టిషర్టులు పంపిణీ

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట పట్టణంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావుకు మద్దతుగా విస్సన్నపేట యూత్ తరఫున వెంపాటి వేమన రిక్షా కార్మికులకు టీ షర్టు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బల్లారెడ్డి కష్టారెడ్డి నందిగాం నాగేశ్వరావు మందపాటి హేమ సుందర్ రెడ్డి రిక్షా కార్మికులు పాల్గొన్నారు.

విజయవాడ అభివృద్ధి చెందాలంటే సిపిఎం ను గెలిపించండి

ప్రజాశక్తి - అజిత్ సింగ్ నగర్ : 59వ డివిజన్ పాతసింగనగర్‌లో సిపిఎం అభ్యర్థి చిగురుపాటి బాబూరావు గెలుపు కోసం సిపిఎం నాయకులు ఆంధ్ర మాల్యాద్రి ఆధ్వర్యంలో గురువారం విస్తృత పర్యటన ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర మాల్యాద్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆలోచించి ఓటు వేయాలని సిపిఎంకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. విజయవాడ అభివృద్ధి చెందాలంటే కమ్యూనిస్టులకు మద్దతు తెలపాలని ప్రజా సమస్యలు తీరాలంటే పిలిస్తే పలికే నాయకులు కావాలని అన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తిని సింగ్‌నగర్ వాంబే కాలనీ ప్రకాష్ నగర్ కండ్రిగ రాజీవ్ నగర్ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ఇండియా వేదిక బలపరిచిన బాబూరావును, విజయవాడ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వల్లూరు భార్గవ్‌ను గెలిపించాలని కోరారు. ముస్లింల హక్కుల కోసం నిలబడేది కమ్యూనిస్టులు, కాంగ్రెస్ మాత్రమే అన్నారు. సిపిఎం కార్యకర్తలు నాగార్జున సన్యాసిరావు రూబేన్ పుల్లారావు, వెంకటేశ్వరరావు కమలకుమార్, ఆనంద్‌కుమార్, దుర్గాభాగ్యం బాబు పాల్గొన్నారు.

ఇండియా వేదికతోనే పేదలకు మేలు

ప్రజాశక్తి - గంపలగూడెం : రాష్ట్రంలో ఇండియా వేదికతోనే పేదల అభివృద్ధి సాధ్యమని తిరువూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి లాం తాంతియా కుమారి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గోసవీడు, అమ్మిరెడ్డిగూడెం, కొత్తపల్లి, వినగడప, అనుములంక, కనుమూరు, తదితర గ్రామాలు పర్యటించి ప్రచారం చేశారు. తాంతియా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల మేలుకై (కాంగ్రెస్ పార్టీ) హస్తం గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్లపల్లి రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ రోడ్డు షోలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడ సురేష్, మండల సిపిఎం కార్యదర్శి గువ్వల సీతారాం రెడ్డి, సిపిఐ కార్యదర్శి షేక్ నాగుల మీరా, జిల్లా జనరల్ సెక్రెటరీ మోదుగు డేనియల్ పాల్గొన్నారు.

కూటమికి అధికారం తథ్యం : వంగవీటి రాధా

జగ్గయ్యపేట: ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా టిడిపి, జనసేన, బీజేపీ ప్రజా కూటమి అద్భుతమైన మేనిఫెస్టోను రూపొందించిందని వంగవీటి రాధాకృష్ణ అన్నారు. గురువారం జగ్గయ్యపేట నియోజకవర్గం కూటమి అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)తో కలిసి జగ్గయ్యపేట మండలంలో గండ్రాయి, మల్కాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంలో అధికార వైసిపిని వీడి చావా కృష్ణయ్య టిడిపిలో చేరారు. వీరికి తాతయ్య, వంగవీటి రాధా పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వంగవీటి రాధాకృష్ణ మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ని జగన్ మోహన్ రెడ్డి తీసుకొస్తున్నారు మీ పేరు మీద ఉన్న స్థలాలు పొలాలను మీరు కష్టపడి సంపాదించుకున్న మీ హక్కును కాగితాలను జగన్మోహన్ రెడ్డి దగ్గర పెట్టుకొని ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.

శ్రీరాం తాతయ్య సతీమణి ప్రచారం

జగ్గయ్యపేట : ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 3వ వార్డు వెంకటగిరి గుట్టలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీల మహిళలతో మరియు నాయకులతో కలిసి శ్రీరాం తాతయ్య సతీమణి శ్రీరాం శ్రీదేవి, శ్రీరాం చిన్నబాబు సతీమణి శ్రీరాం శ్రీవల్లి పాల్గొని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వార్డు లోని ప్రతి ఇంటింటికి వెళ్లి తన భర్త శ్రీరాం తాతయ్య గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు గుర్తు చేసి, టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు.

ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : బిజెపిని బలపరుస్తున్న టిడిపి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలను చిత్తు చిత్తుగా ఓడించి ఇండియా కూటమి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కర్నాటి అప్పారావు కోరారు. మండలంలోని మల్కాపురం గండ్రాయి షేర్ మహమ్మద్ పేట తక్కెళ్ళపాడు అనుమంచిపల్లి గ్రామాల్లో ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కర్నాటి అప్పారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కర్నాటి అప్పారావు మాట్లాడుతూ దేశంలో కులాన్ని, మతాన్ని విడదీసి పాలించింది బిజెపి అని, దేశంలో ఏమైనా డ్యాంలను నిర్మించారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్ర కుమార్ స్వామి, ధనుంజయ్, జగ్గయ్యపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు అన్నెపాక వెంకటేశ్వర్లు, వత్సవాయి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బంకా ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిమ్మసత్తి శీను, సిపిఎం పార్టీ నాయకులు కోట రవికుమార్, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

సామినేని ఉదయభాను ప్రచారం

ప్రజాశక్తి వత్సవాయి : మండలంలోని, ఆళ్ళురుపాడు, పోలంపల్లి గ్రామాల నందు రాష్ట్ర ప్రభుత్వ విప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు చైర్మన్ తాతినేని పద్మావతి, డాక్టర్ నూరి పర్వీన్ (10రూ డాక్టర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమాన్ని తెలియపరుస్తూ నియోజకవర్గంలో తను చేసిన అభివృద్ధిని వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రతి ఒక్కరికి మంచి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, వైసిపి సీనియర్ నాయకులు కాటేపల్లి రవికుమార్, వైస్ ఎంపీపీ రామలక్ష్మి, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు కొమ్ముకాసే శక్తులను తరిమికొట్టండి

ప్రజాశక్తి - మైలవరం : కార్పొరేట్లకు కొమ్ముకాసే బీజేపి, బిజెపి బలపరిచిన కూటమి అభ్యర్థులను తరిమికొట్టాలని ఇండియా వేదిక బలపరిచిన మైలవరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొర్రా కిరణ్, పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మైలవరంలోని అయ్యప్ప నగర్, ఎస్సీ కాలనీ, పుర గుట్ట, జి.కొండూరు మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరొకసారి బిజెపి, దాని మిత్రపక్షాలకు అవకాశం ఇస్తే ప్రభుత్వ కంపెనీలను ప్రైవేటు శక్తులకు ధారాదత్తం చేస్తారని, మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ మతకలహాలు సృష్టిస్తారని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే ఇండియా వేదిక బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు.

వైసిపి గెలుపునకు ప్రచారం

ప్రజాశక్తి విస్సన్నపేట : తాతకుంట్ల గ్రామంలో సర్పంచ్ ప్రొద్దుటూరు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గీత కార్మికులను ఆప్యాయంగా పలకరిస్తూ నాయకులు ప్రచారం నిర్వహించారు. జగన్ ఇచ్చిన సంక్షేమ పథకాలు అందాయని తెలుసుకుంటూ ప్రస్తుత ఎన్నికల మేనిఫెస్టో తెలియజేస్తూ బ్యాలెట్‌పై ఓటు వేసే పద్ధతిని వివరిస్తూ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి విజయవాడ పార్లమెంట్ వైసిపి అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని) తిరువూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్థి నల్లగట్ల స్వామి దాసరి అత్యధిక మెజారిటీతో గెలిపించి జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకునే బాధ్యత మనందరి బాధ్యతనీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ కాలేశా రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడ శ్రీనివాసరావు (ఇంజనీర్) హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మేడ తిరుపతిరావు సీనియర్ నాయకులు కొడుమూరి విష్ణువర్ధన రావు, మల్లేశ్వరరావు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

వైసిపి విజయాన్ని కోరుతూ కొమ్మినేని ప్రచారం

ప్రజాశక్తి - నందిగామ : జగ్గయ్యపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను, విజయవాడ పార్లమెంటు వైసిపి ఎంపి అభ్యర్థి కేశినేని నాని విజయాన్ని కాంక్షిస్తూ కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ గురువారం నందిగామ మండలం మాగల్లు గ్రామంలో ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ గడపగడపకు వెళ్లి ఓటర్లను కలిసి ఉదయభాను, కేశినేని నానిలకు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వ్యాపారులతో ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ వ్యాపారస్తులతో ఎంఎల్సి మొండితోక అరుణ్ కుమార్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మా నడవడిక... మా పనితీరు నచ్చితేనే ... పార్టీలకు, రాజకీయాల అతీతంగా.... మరోసారి ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు గెలిపించాలని అభ్యర్థించారు. వైసీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కన్వీనర్ చల్లా బ్రహ్మం, ఆర్యవైశ్య ప్రముఖులు గోపు శ్రావణ్ తదితరులు ఓట్లు అభ్యర్థించారు.

ఇండియా వేదిక అభ్యర్థుల గెలుపు కోరుతూ ప్రచారం చేస్తున్న నాయకులు

మైలవరంలో ప్రచారంలో పాల్గొన్న బొర్రా కిరణ్

జగ్గయ్యపేటలో కూటమి నాయకుల ప్రచారం

జగ్గయ్యపేటలో టిడిపి ప్రచారంలో రాధాకృష్ణ

నందిగామలో సౌమ్య ప్రచారం

ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు ప్రచారం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం అంబారుపేట, ఐతవరం, కంచల, అడవిరావులపాడు తదితర గ్రామాలలో గురువారం నందిగామ వైసీపీ ఎంఎల్ఎ అభ్యర్థి మొండితోక జగన్ మోహన్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 2019లో నందిగామలో టిడిపికి బుద్ధి చెప్పిన ప్రజలు.... మరొకసారి టిడిపికి సమాధి కట్టడానికి సిద్ధమయ్యారని తెలిపారు.

వైసిపి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మొండితోక జగన్ మోహన్ రావు, విజయవాడ పార్లమెంటు వైసీపీ ఎంపీ అభ్యర్థి కేశినేని నాని విజయాన్ని కాంక్షిస్తూ నందిగామ 14వ వార్డ్ లో వార్డ్ వైసీపీ ఇన్‌చార్జ్ నాదెండ్ల నరేంద్ర గురువారం నెహ్రూ నగర్‌లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ గడపగడపకు వెళ్లి ఓటర్లను కలిసి మొండితోక జగన్ మోహన్ రావు, కేశినేని నానికి ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

నందిగామలో తంగిరాల సౌమ్య ప్రచారం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలం మునగచర్ల, అనాసాగరం గ్రామాల్లో గురువారం టిడిపి అభ్యర్థి తంగిరాల సౌమ్య ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

జోరుగా ప్రచారాలు

అవనిగడ్డలో వైసిపి అభ్యర్థి గెలుపునకు ప్రచారం

జనసేన అభ్యర్థి మండలి రోడ్ షో

ప్రజాశక్తి - చల్లపల్లి : మండల పరిధిలోని వక్కలగడ్డలో ఓటమి అభ్యర్థులు గెలిపించాలని కోరుతూ అవనిగడ్డ నియోజకవర్గ జనసేన అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

'విజయం వైసిపిదే'

ప్రజాశక్తి - చల్లపల్లి : ఎన్నికల ప్రచారంలో భాగంగా అవనిగడ్డ నియోజక వర్గం చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు రామానగరం 83వ బూత్ ప్రచారాన్ని వైసిపి శ్రేణులు మండల పార్టీ అధ్యక్షుడు శిరం.వెంకట సత్య నారాయణ (నాని) అధ్యక్షతన బుధవారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13న జరగబోయే ఎన్నికలో రాష్ట్ర అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు ప్రతి పెదవాడి ఇంటికి చేరాలి అన్నా అవ్వ, తాతలు, వికలాంగుల పెన్షన్ ఇంటికి రావాలి అన్నా ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని గెలిపించవలసిన ఆవశ్యకతను వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నా సింహాద్రి రమేష్ బాబుకు మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సింహాద్రి చంద్రశేఖర్‌కు తమ అమూల్యమైన ఓటు ముద్రను ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాయుడు చంద్ర శేఖర్, చల్లపల్లి మండల బీసీసెల్ అధ్యక్షుడు గంజాల శ్రీను బాబు, జిల్లా ప్రచార కమిటీ ఉపాధ్యక్షుడు ముచ్చు శ్రీనివాసరావు, పంచాయతీ వార్డు మెంబర్ పేరే శివరాం పాల్గొన్నారు.

కూటమి రోడ్ షో

ప్రజాశక్తి - మోపిదేవి : మోపిదేవి మండల వ్యాప్తంగా గురువారం చేపట్టిన టిడిపి, జనసేన, బిజెపి మిత్రపక్షాల రోడ్ షో అత్యంత ఉత్సాహభరితంగా సాగింది. జనసేన అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్‌కు మిత్రపక్షాలు గజమాలతో స్వాగతం పలికారు. వర్షం కురుస్తున్న లెక్కచేయక మోపిదేవి పురవీధులలో ర్యాలీ సాగింది. రావివారిపాలెం వెంకటాపురం పెదకళ్ళేపల్లి పరిసర గ్రామాల నుంచి బుద్ధ ప్రసాద్ కి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది జనసేన నాయకులు తెలుగుదేశం నాయకులు ర్యాలీ విజయవంతంగా కృషి చేశారు.

టిడిపి అధికారంలోకి వస్తేనే సంక్షేమం : ముద్దరబోయిన

ప్రజాశక్తి - గన్నవరం : చంద్రబాబు అధికారంలోకి వస్తేనే అభివృద్ధి అని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గన్నవరం నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. గన్నవరం నియోజకవర్గంలో గన్నవరం మండలం తెంపల్లి (బల్లిపర్రు) గ్రామం లో గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి విజయాన్ని కోరుతూ గురువారం రాత్రి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న వస్తాడు సంక్షేమ పథకాలు అన్ని అమలు పరుస్తాడు పన్నులన్నీ తగ్గించేస్తాడు అంటే జగన్ వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయడం మానేసి పన్నులనుమాత్రం సామాన్యులపై బాదాడన్నారు. 99 శాతం మేనిఫెస్టోను అమలు చేసామంటూ వస్తున్న అధికార పార్టీ నాయకులను ఒక్కటి అడగండి అని మీరు ఇచ్చిన మద్య నిషేధం హామీ ఏమయిందని ప్రశ్నించారు. సిపిఎస్ రద్దు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.

నాగాయలంకలో బుద్ధ ప్రసాద్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థి మండలి బుద్ధ ప్రసాద్ విస్తతంగా మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం భావదేవరపల్లి నుండి మోటార్ సైకిల్‌తో ర్యాలీగా కమ్మన మోల సంగమేశ్వరం పాత ఉపకారి చోడవరం నగేగడ్డ మీదిగా మర్రిపాలెం వరకు ప్రచారం సాగింది. ఈ సందర్భంగా వైసిపి పాలనను నిరసిస్తూ నియోజకవర్గంలో బుద్ధ ప్రసాద్ చేసిన అభివృద్ధి పనులను రాబోయే కాలంలో చేయబోయే పనులను పాటల రూపంలో వివరిస్తూ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తనకు మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వల్లభనేని బాలశౌరిని రెండు ఓట్లు గాజు గ్లాస్ గుర్తుపై వేసి గెలిపించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు రోడ్‌షోలో పాల్గొన్నారు. బుద్ధ ప్రసాద్ కుటుంబ సభ్యులు నాగాయలంక మండలంలో ప్రచారం నిర్వహించారు. బుద్ధ ప్రసాద్ కుమారుడు మండలి వెంకట్రామ్, ఆయన కుమార్తె శీలం కృష్ణ ప్రభ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ ఎన్డీఏ కూటమి ఇస్తున్న సూపర్ సిక్స్ పథకాలు వివరించారు. ఎదురు బండి గ్రామంలో బుద్ధ ప్రసాద్ చిన్న కుమార్తె కనపర్తి అవనిజ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి అవనిగడ్డ నియోజకవర్గం మచిలీపట్నం పార్లమెంటుకు వల్లభనేని బాలశివరీని గాజు గ్లాస్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించవలసిందిగా కోరారు ఈ సందర్భంగా నమూనా బ్యాలెట్ అందించి ఆరో వరుసలో ఉన్న గాజు గ్లాసు చూపించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అవనిగడ్డలో మండలి బుద్ధ ప్రసాద్ రోడ్‌షో

రమేష్ బాబు సతీమణి ప్రచారం

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డ అసెంబ్లీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు సతీమణి కెప్టెన్ లక్ష్మి కుమార్తె సింహాద్రి ఉజ్వల ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం ఆ గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి అందించే సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన రెండు కోట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావును అవనిగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబును అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి దేవి జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నలుపుర్తి రమేష్ వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వైసిపిని గెలిపించాలి : లీగల్ సెల్ కన్వీనర్

ప్రజాశక్తి- నందిగామ : అనేక సంక్షేమ పథకాల ద్వారా రూ.2 లక్షల 75 వేల కోట్ల నేరుగా ప్రజలకు అందించిన మహోన్నత వ్యక్తి మన సిఎం జగన్ అని ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గ వైసీపీ లీగల్ సెల్ కన్వీనర్ అద్దంకి మణిబాబు పేర్కొన్నారు. మన రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అన్నం పెట్టి మనకు భరోసా భద్రత కల్పించి మన జీవితాల్లో వెలుగులు నింపిన జగన్‌కు ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ కూటమి హామీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని వారి అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించ టానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని మణిబాబు తెలిపారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

ప్రజాశక్తి - వత్సవాయి : గ్రామాల్లో శాంతిభద్రతలు కు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎసిపి నందిగామ డాక్టర్ రవికిరణ్ అన్నారు. మండలంలోని పోలంపల్లి గ్రామంలో శాంతి భద్రతలపై అవగాహన కల్పించారు. ఎన్నికల సందర్భంగా ప్రజలు సహకరించాలని ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, అందరూ ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని గొడవలకు దిగి జీవితాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని సూచించారు. అవగాహన కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో కూటమి అభ్యర్థులు

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక 1, 36, 35, 34, 33, 32, 31, 25, 21, 24 వార్డుల్లో ప్రజలకు అభివాదాలు చేస్తూ, టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము, ఎంపి అభ్యర్థి వల్లభనేని బాలశౌరిలు రోడ్ షో ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించే బాధ్యత నాదన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర్రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

వైసిపికి రాష్ట్ర మాల మహానాడు మద్దతు

ప్రజాశక్తి - గుడివాడ : మాలల సత్తా ఏంటో ఎన్నికల్లో చంద్రబాబుకు చూపిస్తాం... రాష్ట్రంలోని ఎస్సీ, బీసీ, మైనారిటీ వర్గాలన్ని సీఎం జగన్ నాయకత్వానికి మద్దతుగా ఉన్నాయని ఏపీ మాలల జేఏసీ అధ్యక్షుడు పొంగులేటి జయరాజు, మాలమహానాడు ఉపాధ్యక్షులు శావ నాగజగన్ బాబురావు, మాల మహానాడు రాష్ట్ర లీగల్ అడ్వైజర్ గంటా తిరుమలరావులు అన్నారు. గుడివాడ వైసీపీ ఎన్నికల కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద వర్గాలు, ఎస్సీ వర్గాల సంక్షేమానికి సీఎం జగన్ ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎన్డీఏ కూటమి రాజకీయ స్వార్ధానికి బలికాకుండా ఉండేందుకు రాష్ట్రంలోని మాల సంఘాలన్నీ జేఏసీగా ఏర్పడినట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చేసి తీరతామని చంద్రబాబు ప్రకటించడం దారుణమన్నారు. మాల ల ఓట్లు మాకు అవసరం లేదు అనేలా ఎన్డీఏ కూటమి వ్యవ హరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఆశయాలకు అను గుణంగా సీఎం జగన్ పాలన సాగుతుందన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టి పేద పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా పేద వర్గాలకు ప్రభుత్వ సేవలు గుమ్మం వద్దకే తీసుకువస్తూ ప్రతి ఒక్కరికి ఆరోగ్య భద్రత కల్పించిన జగన్‌ను తప్పకుండా గెలిపించు కుంటామన్నారు.

ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - తిరువూరు : ఈ నెల 13న జరిగే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగం ఆవశ్యకతను వివరిస్తూ తిరువూరులో వాకర్స్ క్లబ్ సభ్యులు గురువారం బైక్ ర్యాలీని నిర్వహించారు. స్థానిక బోసు బొమ్మ సెంటర్‌లో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిణి కె.మాధవి ర్యాలీని ప్రారంభించారు. సుందరయ్య కాలనీ, మధిర రోడ్, పాత తిరు వూరు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, రేగు చెట్టు సెంటర్, జై భావి సెంటర్, చీరాల సెంటర్, రాజుపేట మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని, సమర్థులైన నాయకులను ఎన్నుకోవడానికి ఇదొక సదవకాశమని నినాదాలు చేస్తూ ప్రదర్శన చేశారు.

అవగాహన ర్యాలీ ప్రారంభిస్తున్న రిటర్నింగ్ అధికారి మాధవి

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గగుడి కొండ క్రింద జరుగుతున్న అభివృద్ధి పనులు గురువారం ఆలయ కార్యనిర్వాహనాధికారి కెఎస్ రామారావు పరిశీలన చేశారు. ఆలయం నందు కొండ క్రింద జరుగుచున్న అభివద్ధి పనులను క్షేత్ర స్థాయిలో సమీక్షించి, ఆలయ ఇంజినీరింగ్ సిబ్బంది మరియు కాంట్రాక్టర్ వార్లతో కలిసి సదరు పనుల గురించి చర్చించారు. ఇందులో భాగంగా ప్రసాదం పోటు, ఎలేవేటెడ్ క్యూ కాంప్లెక్స్ తదితర పనులను పరిశీలించారు. ఆలయ అధికారులకు, కాంట్రాక్టర్ వారికి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కార్యనిర్వాహణాధికారి రామారావు ఆదేశించారు.

నేడు అక్షయ తృతీయ సందర్భంగా మహాలక్ష్మీ యాగం

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం దుర్గగుడిలో ఈనెల 10వ తేదీ శుక్రవారం అక్షయ తతీయ సందర్భంగా దేవస్థానం నందు 'మహాలక్ష్మి యాగం' వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కెఎస్ రామారావు తెలిపారు. యాగంలో పాల్గొనదలచిన భక్తులు దేవాలయ వెబ్‌సైట్ ద్వారా టిక్కెట్లు పొందవచ్చున్నారు. రూ.1,000లు చెల్లించి యాగంలో పాల్గొనవచ్చున్నారు. 10వ తేదీ ఉదయం 9.30 గంటలకు యాగం ప్రారంభమౌతుందన్నారు. అనంతరం ఇద్దరికి శీఘ్ర దర్శనం కల్పిస్తామని తెలిపారు.

మళ్లీ వచ్చేది జగన్ ప్రభుత్వమే : సుధారాణి

ప్రజాశక్తి - గంపలగూడెం: రాష్ట్రంలో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే (వైసిపి) ఏర్పడుతుందని ఉమ్మడి కష్ణాజిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ నల్లగట్ల సుధారాణి తెలిపారు. గురువారం సాయంత్రం మండలంలోని కొనిజర్ల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ గ్రామ నాయకులు బొల్లా కరుణాకర్ రావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సుధారాణి మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలకు తగ్గట్టుగా అభివద్ధి చేసినట్లు చెప్పారు. రేపటి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అభ్యర్థులను గెలిపించాలన్నారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు ఉద్ఘాటించారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉన్నాం

ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్

ప్రజాశక్తి కంచికచర్ల : గడచిన ఐదేళ్లుగా నియోజకవర్గంలో ఆర్యవైశ్యులకు తాము పూర్తిగా అండగా ఉన్నామని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ తెలిపారు. కంచికచర్ల ఆర్యవైశ్య ప్రముఖులతో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారస్తుల మీద గత ఐదు ఏళ్ళ పాలనలో ఈగ కూడా వాలకుండా పూర్తిగా అండగా ఉన్నామని, నియోజకవర్గంలోని వ్యాపారస్తులు, ఆర్యవైశ్యులు ఏ పని మీద వచ్చినా తమ వంతుగా పనులు పూర్తి చేసి పెట్టామని తెలిపారు. గత పాలకులకు, తమకు గల వ్యత్యాసాన్ని గమనిం చాలని, తమ నడవడిక, పనితీరు నచ్చితేనే పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా మరోసారి ఎమ్మెల్యేగా డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుని గెలిపించాలని అభ్యర్థించారు.

మాట్లాడుతున్న అరుణ్ కుమార్

48 గంటల ముందు మద్యం షాపులు మూయాలి

ప్రజాశక్తి-విజయవాడ : జిల్లాలో పోలింగ్ రోజుకు ముందు 48 గంటలు, కౌంటింగ్ రోజున అన్ని మద్యం షాపులు మూసి ఉంచి డ్రై డే గా పాటించాలని ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఢిల్లీ రావు తెలిపారు. జిల్లాలో ఎన్నికలు శాంతియుతంగా సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలో పోలింగ్ రోజు అనగా మే 13వ తేదీకి 48 గంటలు ముందు అనగా మే 11వ తేది సాయంత్రం 7గంటల నుండి మే 13వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు జిల్లాలోని అన్ని మద్యం షాపులు, బార్లు, క్లబ్బులు,కల్లు అంగళ్లు, హెూటల్లు, రెస్టారెంట్ క్లబ్బులు, ఇతర మద్యం షాపులు మూసి ఉంచాలని తెలిపారు.

ఓటర్లు నిర్భయంగా ఓటు వేయాలి

రాష్ట్ర ప్రత్యేక పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రా

మాట్లాడుతున్న దీపక్ మిశ్రా

ప్రజాశక్తి - కలక్టరేట్ (కృష్ణా) : ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా నిర్వహించేందుకు, ఓటర్లు నిర్భయంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పోలీస్ అధికారులు సమిష్టిగా సమన్వయంతో కషి చేయాలని రాష్ట్ర ప్రత్యేక పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రా సూచించారు. సాధారణ ఎన్నికలు 2024 సంబంధించి ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రత్యేక పోలీస్ పరిశీలకులుగా నియమించిన శ్రీ దీపక్ మిశ్రా గురువారం కలెక్టరేట్లో రాష్ట్ర ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జివిజి అశోక్ కుమార్, మచిలీపట్నం పార్లమెంటు పోలీస్ అబ్జర్వర్ ప్రసాద్ ప్రలాద్ అక్కనోరు, మచిలీపట్నం లోక్సభ, పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ అసెంబ్లీ స్థానాలకు సాధారణ పరిశీలకులు జాన్ కింగ్స్ లే, గన్నవరం, గుడివాడ, పామర్రు, పెనమలూరు శాసనసభ స్థానాలకు సాధారణ పరిశీలకులు నరహరి సింగ్ బంగర్, మచిలీపట్నం, అవనిగడ్డ, పామర్రు, పెనమలూరు అసెంబ్లీ స్థానాలకు ఎన్నికల వ్యయ పరిశీలకులు చవాన్ ప్రవీణ్ మోహన్ దాస్, గన్నవరం, గుడివాడ, పెడన అసెంబ్లీ స్థానాలకు ఎన్నికల వ్యయ పరిశీలకులు వికాస్ చంద్ర కరోల్, జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, ఎన్నికల సంబంధిత అధికారులతో కలెక్టరేట్లో స్పందన మీటింగ్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి జిల్లాలో మచిలీపట్నం పార్లమెంటు పరిధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు గన్నవరం, గుడివాడ, పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ, పామర్రు, పెనమలూరు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పోలీస్ పరిశీలకులు దీపక్ మిశ్రా మాట్లాడుతూ జిల్లా సరిహద్దు చెక్పోస్టులు, అంతరాష్ట్ర సరిహద్దులలో నిఘా ఉంచి ఎన్నికల్లో అక్రమ మద్యం, డబ్బు, ప్రలోభాల రవాణా అరికట్టే చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, పి పద్మావతి, వివిధ ఎన్నికల అంశాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

నందిగామలో హోమ్ ఓటింగ్

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలో గురువారం హోమ్ ఓటింగ్ నిర్వహించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ మొత్తంగా 103 ఓట్లు పోలయ్యాయని నందిగామ ఆర్ఓ నందిగామ ఎ.రవీంద్రరావు పేర్కొన్నారు. గురువారం హోమ్ ఓటింగ్‌ను నందిగామ నియోజకవర్గ స్థాయిలో 3 టీమ్స్‌తో నిర్వహించారని తెలిపారు. ఈ ఓటింగ్‌లో 28 హోమ్ ఓటర్లు వారి ఓటు హక్కు వినియోగించుకున్నారని పేర్కొన్నారు.

మృతుని కుటుంబానికి ఎంఎల్‌సి పరామర్శ

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణం లోని 16 వ వార్డులో ఎలక్ట్రీషియన్ కామా రాజేష్ అనారోగ్యంతో మృతి చెందారు. రాజేష్‌కు భార్య, ఇద్దరు కుమారులు. శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ బుధవారం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బెల్ట్ షాప్ నిర్వాహకుడి అరెస్టు

కంకిపాడు : కష్ణాజిల్లా కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామ శివారులో మద్యం అమ్ముతున్న పిట్టా నారాయణ రావుని పట్టుకుని అతని వద్ద నుండి 9 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని, అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు కంకిపాడు మండలంలో బెల్ట్ షాపు నిర్వహిస్తే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సందీప్ తెలియజేశారు.

న్యాయవాది మృతికి సంతాపం

ప్రజాశక్తి - గుడివాడ : ఉపాధ్యాయునిగా, జనవిజ్ఞాన వేదిక నాయకునిగా, న్యాయవాదిగా, కోరు ఆనంద్ గుడివాడ పట్టణానికి అందించిన సేవలు మరువలేనివని, సాహితీ స్రవంతి గుడివాడ శాఖ ఒక ప్రకటనలో సంతాపం ప్రకటించింది. మూత్ర పిండాల సమస్యతో బాధపడుతూ బుధవారం సాయంత్రం విజయవాడలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో మృతి చెందిన ఆనంద్ కుటుంబానికి సాహితీ స్రవంతి నేతలు, సురేంద్ర, మాల్యాద్రి, కోటేశ్వరరావు, వెంకటేశ్వర రావు, రూప, సిపిఎం గుడివాడ పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి, ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని, సిఐటియు పట్టణ కార్యదర్శి టి.లక్ష్మణరావు, రేపాని కొండ, న్యాయవాది సుధాకర్ లు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. మృతుడు ఆనంద్‌కి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

ప్రజాశక్తి - కంకిపాడు : ఈడుపుగల్లు మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి, సిపిఐ సీనియర్ నేత మేరుగ విజయకుమార్ అనారోగ్యంతో మృతి చెందారు. విజయకుమార్ సిపిఐ తరపున పలు ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందారు. నిజాయితీ, ధర్మం రెండు కళ్ళుగా విజయకుమార్ తన రాజకీయ ప్రస్థానం నిర్వహించి, రెండు సార్లు సర్పంచ్‌గా, ఒకసారి ఎంపిటిసిగా సిపిఐ జిల్లా కార్యదర్శిగా, కళాకారుడుగా సేవలందించారు. విజయ్ కుమార్ మృతికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్, సిపిఐ జిల్లా కార్యదర్శి కె.తాతయ్య, తదితరులు సంతాపం తెలిపారు.

ఎన్నికల ప్రచారంలో వైసిపి నాయకులు

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం నరసాపురం గ్రామం లో వైసీపీ నాయకులు అల్లు గణపతి రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి గడపకు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పథకాలు వివరిస్తూ విజయవాడ పార్లమెంటు అభ్యర్థి కేసినేని శ్రీనివాస్ (నాని), తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లగట్ల స్వామి దాస్ ని గెలిపించాలని కాంక్షిస్తూ ఓట్లను అర్ధిస్తూ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమం లో కాసర చెన్నారెడ్డి, మిద్దె నాగు మయ్య తానంకి రాంబాబు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి సుందరరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా

ఉపాధ్యాయుల రక్తదానం

రక్తదానం చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : యు.టి.ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి, ఉద్యమ నాయకులు, ఏ.కష్ణ సుందరరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం పలువురు ఉపాధ్యాయులు రక్తదానం చేశారు. యుటిఎఫ్, రెడ్‌క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఏ.సుందరయ్య ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా సుందరయ్య మాట్లాడుతూ యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయం విజయవాడలో ఈ రక్తదానం కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి.మనోహర్ కుమార్ మాట్లాడుతూ కృష్ణ సుందరరావు సర్వీస్ మొత్తం యు.టి.ఎఫ్ సంఘంలో పలు బాధ్యతలు నిర్వహించి సంఘానికి విశేష కృషి చేశారని చెప్పారు. రాష్ట్ర కార్యదర్శి కె.ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ సుందరరావును స్మరించుకుంటూ యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రక్త దానం శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. రాష్ట్ర ప్రచురణ కమిట్ కన్వీనర్ శ్రీ ఎం. హనుమంతు రావు, రాష్ట్ర పూర్వ కోశాధికారి కె.సంజీవ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.సుందరయ్య మాట్లాడుతూ నూజివీడు ప్రాంతంలో యుటిఎఫ్ సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. వారిలో రక్త దానం చేయుటకు అర్హత కొంత మంది పొంది దానం చేసిన వారి లో పి.లీల, ఏ.అనంత్ కుమార్, ఎం.రత్న కమల్ బాబు, వి.వసంత రావు, జి.లక్ష్మీ నారాయణ, పి.కారుణ్య దేవ, బి.శిరీష్ బాబు, ఏ.కిరణ్, తదితరులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీ కె శ్రీనివాస రావు అధ్యక్షత వహించగా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు, ఏ.సుందరయ్య ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు ఎం.కృష్ణయ్య, జిల్లా కోశాధికారి శ్రీ పి.నాగేశ్వర రావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఏ.గోపాల కృష్ణ, జిల్లా కార్యదర్శి ఏ.అనంత్‌కుమార్, బి.రమణయ్య, డి.హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

'ప్రజలారా ఆలోచించండి' కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జనవిజ్ఞాన వేదిక కొండపల్లి పట్టణ కమిటీ సమావేశం స్థానిక డాక్టర్ మోహనరావు మెమోరియల్ ట్రస్టు హాస్పిటల్‌లో డాక్టర్ మామిడి సీతారామారావు అధ్యక్షతన గురువారం జరిగింది. పట్టణ కమిటీ ముద్రించిన 'ప్రజలారా ఆలోచించండి' కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని జనవిజ్ఞాన వేదిక నాయకులు కోరారు. ప్రలోభాలకు లొంగకుండా దార్శనికత చూపే నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేవీవీ నాయకులు వి.మురళీ మోహన్, పి.కామేశ్వరరావు, ఎస్.మస్తాన్ వలీ, యలమందయ్య, ఎస్.కె.సర్దార్ సాహెబ్, ఎస్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జల్లులతో చల్లబడ్డ దివిసీమ

ప్రజాశక్తి - అవనిగడ్డ : ఏప్రిల్ నెల నుండి సూర్యప్రతాపానికి తల్లడిల్లిపోతున్న దివిసీమ వాసులకు గురువారం కురిసిన వర్షపు జల్లులు సేద తీర్చాయి. ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభమైన వర్షపు జల్లులు 11:30 గంటల వరకు కురుస్తూనే ఉన్నాయి. దీనితో పల్లపు ప్రాంతాలు జలమయం కాగా రహదారులపై వర్షపు నీరు ప్రవహించింది మే నెలలో ఎండ తీవ్రత వడగాలులు విపరీతంగా ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ఆందోళన చెందుతున్న ప్రజలకు తాజాగా కురిసిన వర్షం ఊరటనిచ్చింది. గత రెండు రోజుల ముందు వీచిన గాలి దుమారానికి మామిడి అరటి బొప్పాయి లాంటి పంటలకు నష్టం వాటిల్లింది గురువారం కురిసిన భారీ వర్షంతో వాతావరణం చల్లబడినట్లు అయ్యింది.

జగన్మోహన్ రావును గెలిపించండి : శశికళ

ప్రజాశక్తి - కంచికచర్ల : ఈ నెల13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని తద్వారా నందిగామ లో డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ఎమ్మెల్యే గా గెలుపు ఖాయమని. ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ సతీమణి మొండితోక శశికళ అన్నారు. నందిగామ వైసిపి. అభ్యర్థి జగన్మోహన్ రావు కు మద్దతుగా గురువారం ఆమె స్థానిక అంబేద్కర్ కాలనీ లో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, నియోజకవర్గంలో మొండితోక జగన్మోహనరావు చేసిన అభివద్ధిని తెలియపరుస్తూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని కోరారు.

సుజుకీ ప్రీ-బుకింగ్స్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్, ప్రముఖ కారు తయారీదారు, ఎంతగానో ఆశించిన 4వ తరానికి చెందిన ఎపిక్ న్యూ షిఫ్ట్ కోసం ప్రీ-బుక్కింగ్స్ ప్రారంభించినట్లు సంస్థ మార్కెటింగ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ ఒక ప్రకటనలలో తెలిపారు. రూ.11,000లు చెల్లించి బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ సరికొత్త తరంలో, ఎపిక్ న్యూ షిఫ్ట్ తమ ఉల్లాసంగా డ్రైవ్ చేసే అవకాశం ఉందని అన్నారు. మారుతి సుజుకీ స్విఫ్ట్ భారతదేశంలో నంబర్ 1 ప్రీమియం హ్యాచ్ బ్యాక్‌గా నిలిచింది. అన్నారు. ఇది ప్రారంభించిన నాటి నుండి ఇప్పటి వరకు 29 లక్షల మంది యజమానులు ఆనందంగా స్వంతం చేసుకున్నారు అని తెలిపారు.

యువతకు క్రికెట్ కిట్లు అందజేత

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం కలగర లక్ష్మీపురం గ్రామంలో యువతను క్రీడారంగంలో అభ్యున్నతిని సాధించడం కోసం వారికి క్రికెట్ కిట్లను ఎన్‌ఆర్ఐ వల్లభనేని గిరి అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువత పాల్గొన్నారు

ఆల్ ఇన్ వన్ చెల్లింపు పరికరం విడుదల

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఫిన్‌టెక్ పరిశ్రమలో అగ్రగామి సంస్థ భారత్ పే, పీఓఎస్, క్యూఆర్, స్పీకర్‌లను ఒకే పరికరంలోకి అనుసంధానించే మొట్ట మొదటి ఆల్ ఇన్ వన్ చెల్లింపు ఉత్పత్తిని భారత్‌పే విడుదల చేసినట్లు సంస్థ రీజనల్ ఇన్‌ఛార్జి కె.సురేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వినూత్న ఉత్పత్తి వ్యాపారుల కోసం లావాదేవీలను క్రమబద్ధీకరించడానికి రూపొందించారన్నారు. విస్తృత శ్రేణి, డెబిట్, క్రెడిట్ కార్డులతో కూడిన సంప్రదాయ కార్డు చెల్లింపు అవకాశాలతో పాటుగా డైనమిక్ స్టాటిక్ క్యూఆర్ కోడ్, ట్యాప్ అండ్ ఫే చెల్లింపు ఎంపికలను అందిస్తుందన్నారు. తొలి దశలో 100కుపైగా నగరాలలో అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. తరువాత ఆరు నెలల్లో 450కిపైగా నగరాలకు విస్తరించనుందని తెలిపారు.

పవన్ కళ్యాణ్‌కు కోట్లు ఎలా వచ్చాయో చెప్పాలి

వైసిపి నాయకులు పోతిన డిమాండ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కేవలం ఒక అపార్ట్మెంట్లో ఉంటూ కారు ఇఎంఐలు కూడా చెల్లించలేని పవన్ కళ్యాణ్ నేడు విలాస వంతమైన ఇల్లు, ఆస్తులు లగ్జరీ కార్లు కేవలం తొమ్మిది సంవత్సరాల్లోనే ఎలా సంపాదించారో చెప్పాలని వైసిపి నాయకులు పోతిన వెంకట మహేష్ డిమాండ్ చేశారు. గురువారం పోతిన మహేష్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేష్ మాట్లాడుతూ ఏ సినిమా అద్భుతమైన విజయం సాధించలేదే వందల కోట్ల రూపాయలు లాభాలు రాలేదే నేడు వేల కోట్ల రూపాయల ఆస్తులు లగ్జరీ కార్లు డబ్బు ఇవన్నీ జనసేన పార్టీ పెట్టాకే పవన్ కళ్యాణ్‌కి వచ్చాయా అని ప్రశ్నించారు. ప్రజారాజ్యం పార్టీ పెట్టాక నడపలేక తీసేశారు. కానీ జనసేన పార్టీ పెట్టడానికి ముందే చంద్రబాబుకి అమ్మేసి డబ్బులు తెచ్చుకున్న దుర్మార్గుడు పవన్ కళ్యాణ్ అన్నారు. మాలాంటి వాళ్లందర్నీ రాజకీయంగా ఆర్థికంగా బలి పశువులు చేసి ఆయన మాత్రం అన్ని రకాలుగా బాగుపడ్డాడని పవన్ కళ్యాణ్ పై మండిపడ్డారు. ప్రజా సేవ కోసం వచ్చారా ప్యాకేజీ తీసుకొని చంద్రబాబుకి ఊడిగం చేయడానికి వచ్చారా? చెప్పాలన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.